# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శనివారం 25 జనవరి 2025

Digital Edition


## కరీంనగర్‌లో గులాబీ పార్టీకి బిగ్ షాక్



ప్రజా గొంతుక డెస్క్ కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ రాజకీయాల్లో పెనుసంచలనం రేగింది. కరీంనగర్ మేయర్ సునీల్రావు బీఆర్ఎస్కు గుడ్ బై చెప్పారు. ఆయనతో పాటు మరో పదిమంది కార్పొరేటర్లు కూడా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వీరంతా మూకుమ్మడిగా బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. బీజేపీ కేంద్రమంత్రి బండి సంజయ్ సమక్షంలో శనివారం వీరంతా బీజేపీ తీర్థం పుచ్చుకోనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రెండవ స్థానానికే పరిమితమైన బీఆర్ఎస్, పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి ప్రభావాన్ని చూపలేకపోయింది. అదే సమయంలో కేవలం ఒకటి రెండు స్థానాలకే పరిమితమయ్యే బీజేపీ రాష్ట్రంలో 8 ఎంపీ స్థానాల్లో విజయం సాధించింది. కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్కు కేంద్ర మంత్రి పదవి లభించింది. కాగా రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలయ్యాక ఆ పార్టీ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుంది. 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పలువురు మేయర్లు, కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి తప్పిన ప్రమాదం

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాన్వాయ్ శుక్రవారం ప్రమాదానికి గురైంది. ఉత్తమ్ తన నియోజకవర్గమైన హుజూర్ నగర్ నుంచి జాన్ పహాడ్ ఉర్సు ఉత్సవాలకు వెళ్తుండగా సూర్యాపేట మండల కేంద్రమైన గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిలబడి ఉండటం చూసి మంత్రి కారును ఆపమని డ్రైవర్ కు సూచించారు. దీంతో డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో వెనుకాల ఉన్న 8 కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనతో కార్ల బానెట్లు దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు. ఈ ప్రమాదం నుంచి మంత్రి ఉత్తమ్ సురక్షితంగా బయటపడటంతో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ఊపిరి పిల్చుకున్నారు. దీంతో అక్కడ ఒక్కసారిగా ట్రాఫిక్ ఏర్పడింది. అనంతరం మంత్రి కారు వెళ్లిపోవటంతో పోలీసులు వచ్చి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు



## బీజేపీ నుంచి సీఎం పదవి ఆఫర్

ప్రజా గొంతుక డెస్క్ తీహార్ జైలులో తానున్న సమయంలో తనకు ముఖ్యమంత్రి పదవిని బీజేపీ ఆఫర్ చేసిందని ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకుడు మనీశ్ సిసోడియా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. ఓ జాతీయ మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. “ నేను జైల్లో చాలా ఇబ్బందులు పడుతున్నానని బీజేపీకి అర్థమైంది. నా భార్య అనారోగ్యంగా ఉందని, కుమారుడు చదువుకుంటున్నాడని తెలుసు. అప్పుడు వాళ్లు నాకు ఓ అల్టిమేటమ్ ఇచ్చారు. ‘ అరవింద్ కేజ్రీవాల్‌ను వదిలేయ్. లేదా జైల్లోనే మగ్గిపో’ అని చెప్పారు. నేను బీజేపీలో చేరితే ఆప్ ఎమ్ఎల్ఏల కూటమిని విచ్ఛిన్న చేస్తామని చెప్పారు. నన్ను ముఖ్యమంత్రిని చేస్తామని ఆఫర్ ఇచ్చారు. ఆ ఆఫర్‌కు అంగీకరించక పోతే సుదీర్ఘకాలం జైల్లోనే ఉండేలా చేస్తామని బీజేపీ బెదిరించింది” అని సిసోడియా ఆరోపించారు.





## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై టమాటాలతో దాడి

ప్రజా గొంతుక డెస్క్ హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డిపై దాడి జరిగింది. కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు కౌశిక్ రెడ్డిపై టమాటాలతో దాడికి పాల్పడ్డారు. క్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలపై బీఆర్ఎస్ కార్యకర్తలు కుర్చీలు విసిరేశారు. పోటాపోటీగా ఇరువర్గాల నినాదాలతో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది

## రాజకీయాలకు గుడ్ బై..



ప్రజా గొంతుక డెస్క్ వైసిపి సీనియర్ నేత విజయసాయి రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆయన రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఆయన ట్వీట్ చేశారు. రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని పేర్కొన్నారు. ఇది పూర్తిగా వ్యక్తిగత నిర్ణయమని, ఏ పార్టీలోనూ చేరడం లేదని విజయసాయి రెడ్డి ఎక్స్ లో తెలిపారు.

## రేవంత్ బృందానికి ఘన స్వాగతం

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం సింగపూర్, దావోస్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకుంది. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రేవంత్ రెడ్డి బృందానికి.. కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సింగపూర్, దావోస్ పర్యటన విజయవంతం చేసి భారీగా పెట్టుబడులు తీసుకొచ్చారంటూ నేతలు, కార్యకర్తలు రేవంత్ రెడ్డిని కొనియాడారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, దానం నగేందర్, ఇతర నేతలు... రేవంత్ బృందానికి ఘన స్వాగతం పలికారు. దావోస్‌లో మొత్తం రూ. 1,78,950 కోట్ల పెట్టుబడులపై వివిధ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. గత పర్యటనలో రూ. 40,232 కోట్ల పెట్టుబడులు రాగా, ఈసారి దానికి 4 రెట్లు పెరిగాయి. తాజా పెట్టుబడులతో దాదాపుగా 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. మొత్తం 20 సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది.



## కాంగ్రెస్ పార్టీ గాంధీ కుటుంబం కేంద్రంగా పని చేస్తోంది



ప్రజా గొంతుక డెస్క్ కిషన్‌రెడ్డి మాట్లాడుతు దేశంలో కాంగ్రెస్ పార్టీ గాంధీ కుటుంబం కేంద్రంగా పని చేస్తోందని ఆయన అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో దేశంలో నిశ్శబ్ధ విప్లవం వచ్చిందని అన్నారు. దళిత నేతలపై కాంగ్రెస్ పార్టీ ఆనాటి నుంచే కక్ష కట్టిందని ఆరోపించారు. నాడు హిందీ భాష వ్యాప్తి కోసం కర్పూరి ఠాకూర్ ఎన్నో ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని.. బిహార్‌కు రెండు సార్లు సీఎంగా వ్యహరించారని గుర్తు చేశారు నేడు రాజ్యాంగం గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడటం హస్యాస్పదంగా ఉందని సెటైర్లు వేశారు. కాంగ్రెస్ ఎప్పుడూ రాజ్యాంగబద్ధంగా పాలన కొనసాగించ లేదని అన్నారు. మదర్ ఆఫ్ డెమొక్రసీ అంటే భారత్ అని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారని గుర్తు చేశారు. అంబర్‌పేట నియోజకవర్గం తులసీరాం నగర్ (లంక) ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ మంత్రి కిషన్ రెడ్డి పంపిణీ చేశారు.

## స్నానం కాదు ఆ నీళ్లు తాగే దమ్ముందా



ప్రజా గొంతుక డెస్క్ రాజధాని ఢిల్లీలో మరికొన్ని రోజుల్లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈక్రమంలోనే ప్రధాన పార్టీలన్నీ పెద్ద ఎత్తున ప్రచారాలు చేస్తున్నాయి. ముఖ్యంగా దేశంలోని అనేక రాష్ట్రాల నుంచి మద్దతు దారులను తెచ్చుకుంటూ ప్రచార కార్యక్రమాల్లో భాగం చేస్తున్నారు అనేక మంది అభ్యర్థులు. అయితే గురువారం రోజు యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ బీజేపీ తరపున ఢిల్లీ ప్రచారానికి వెళ్లారు. ఈక్రమంలోనే ఆమ్ ఆద్మీ పార్టీపై నిప్పులు చెరుగుతూ.. ఢిల్లీలోని యమునా నదిని డంపింగ్ యార్డులా మార్చారంటూ విమర్శించారు. ప్రయాగ్ రాజ్‌లో నేను స్నానం చేశాను, మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ ఢిల్లీ యమునా నదిలో స్నానం చేయగలరా అంటూ కామెంట్లు చేశారు.

# ప్రశ్నిస్తే తాగుబోతులమా?

ఇదేనా ప్రజా పాలన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి పై మండిపడ్డ మాజీ సర్పంచ్
భువనగిరి.జనవరి 24 ప్రజా గొంతుక ప్రతినిధి



భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని వలిగొండ మండల నెమలి కాల్వ మాజీ సర్పంచ్ వంగాల బిక్షపతి గౌడ్ ఒక ప్రకటనలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మాటిమాటికి అభివృద్ధి చేశామని చెబుతున్నారు అభివృద్ధి ఎక్కడ చేశారో చూయిస్తారా అని ఆయన ప్రశ్నించారు ప్రభుత్వం ఇచ్చిన ఆర్ గ్యారంటీలపై ప్రతిపక్షంగా నిలదీస్తే మాపై ఆరోపణ చేయడం ఏంటని ఆయన అన్నారు గ్రామ సభలు దేనికోసం పెట్టారు సమాధానం చెప్పాలన్నారు ఎన్నిసార్లు అప్లికేషన్లు తీసుకుంటారని ఆయన అన్నారు ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్న నేటి వరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ఆయన ఆరోపించారు ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతిపక్ష నాయకుల సలహాలు సూచనలు తీసుకొని ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని ఆయన అన్నారు

# సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరుసద్వినియోగంచేసుకోవాలి

వరంగల్ తూర్పులో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో డివిజన్లు అన్ని పరుగులు పెడుతున్న అభివృద్ధి సంక్షేమం
41వ డివిజన్ యువజన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకొట్ల యాకుబ్ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



పేద ప్రజల కోసం ప్రభుత్వం మరో నాలుగు కొత్త పథకాలు ఈనెల 26న ప్రారంభించేందుకు సిద్ధమైందని కాంగ్రెస్ పార్టీ 41వ డివిజన్ సీనియర్ నాయకుడు కలకొట్ల యాకుబ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించనున్నారు.ఈ గ్రామ సభ లో లబ్ధిదారులు ఎంపిక జరగనుంది.ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని వారు గ్రామసభలో చేసుకునే అవకాశం కల్పించారు.ఒకవేళ గ్రామ సభలో కుదరకపోతే సంబంధిత అధికారులతో ఈ ప్రక్రియ కొనసాగుతుంది.ఈనెల 26న 4 కొత్త పథకాలు అయినా రైతు భరోసా,పంట పెట్టుబడి సాయం,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాలను అమలు చేయనున్నారు.ఈ నేపథ్యంలో వీటికి సంబంధించి లబ్దిదారుల జాబితా తయారీకి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సర్వే పూర్తి చేసింది.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రైతు కూలీలకు ఏడాది రూపాయలు 12 వేల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించనుంది.అలాగే ఇందిరా మహిళా పథకాన్ని లబ్దిదారులకు పాలు విడతల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వారికి రూపాయలు ఆరు లక్షలు ఇవ్వనుంది.అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డులో సవరణ చేయనున్నారు.పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు.ఎవరు అధైర్యపడవద్దు రానివారికి గ్రామసభలో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన కొంతకాలానికి అర్హులైన సభ్యులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకోట్ల యాకూబ్ అన్నారు.కులాల సర్వే (కుల గణన) ఆధారంగా రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలనకు పంపారు.నిర్ణీత ధ్రువీకరణ తర్వాత అర్హులైన లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డు జారీ చేయడం జరుగుతుందని అలాగే మీసేవ ద్వారా కుటుంబ సభ్యుల చేర్పుల కొరకు దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులను కూడా అర్హత ప్రమాణాల ప్రకారం పరిశీలన జరుగుతుందని,ప్రస్తుతం కుల గణన జాబితా పరిధిలోని రానివారు లేదా ఇప్పటికే సమర్పించిన సభ్యుల చేరిక దరఖాస్తు (జాబితాలో లేనివారు) కొత్త రేషన్ కార్డు కోసం వరంగల్ తూర్పు పరిధిలోని డివిజన్లో నిర్వహించే గ్రామసభ సమావేశాల్లో తాజా దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.అర్హులైన లబ్దిదారుల అందరికీ కొత్త రేషన్ కార్డు అందించడానికి ప్రభుత్వ కృషి చేస్తుందని వరంగల్ తూర్పు ప్రజలందరూ ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని కలకోట్ల యాకూబ్ తెలిపారు.

# బిఆర్ఎస్ కొప్పుల గ్రామ అధ్యక్షుడిగా మేకల వెంకన్న

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (జనవరి 24)



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షునిగా మేకల వెంకన్న ను , ఉపాధ్యక్షులుగా మామిడి రవీందర్ ను టిఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడిగా పోతు విష్ణు ను బిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం గ్రామ అధ్యక్షుడు వెంకన్న మాట్లాడుతూ నాపై నమ్మకంతో పార్టీ పెద్దలు ఇచ్చినటువంటి అధ్యక్ష పదవిని రాబోయే స్థానిక ఎలక్షన్లలో పార్టీ గెలుపునకు కృషి చేస్తూ ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీ బలోపేతానికి పని చేస్తానని నన్ను ఎన్నుకోవడానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కి, గండ్ర జ్యోతి కి మండల నాయకులకు గ్రామ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వెంకన్న తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లతా లక్ష్మారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, నారపల్లి నందం,నాయకులు మారేపల్లి కరణ్ బాబు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ఐకాన్ అవార్డు అందుకున్న బొమ్మకంటి అనిల్ కుమార్ హైదరాబాద్ రవీంద్రభారతిలో ఎక్స్ మినిస్టర్ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన బొమ్మ కంటి అనిల్ కుమార్ స్వామి వివేకానంద నేషనల్ ఐకాన్ అవార్డు అందుకున్నారు ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలో అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వారిచే మహనీయురాలు సావిత్రిబాయి పూలే జయంతి మరియు అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న వారిని గుర్తించి అవార్డులు అందజేసి సత్కరించారు అందులో భాగంగా గ్రామీణ వైద్యునిగా సమాజ సేవకునిగా మరియు జర్నలిస్టుగా సమాజానికి సేవ అందిస్తున్న బొమ్మకంటి అనిల్ కుమార్ కి స్వామి వివేకానంద నేషనల్ ఐకాన్ అవార్డు అందజేశారు ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ మహోన్నత వ్యక్తి సంఘ సంస్కర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సావిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా స్వామి వివేకానంద నేషనల్ ఐకాన్ అవార్డు అదృష్టంగా భావిస్తున్న నా సేవలు గుర్తించి నన్ను ఈ అవార్డుకు ఎంపిక చేసిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ సరోజనమ్మ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా అని అన్నారు నేషనల్ ఐకాన్ అవార్డు అందుకున్న సందర్భంగా అనిల్ కుమార్ ని జగిత్యాల జిల్లా మరియు రాయికల్ మండలోని సన్నిహితులు స్నేహితులు గ్రామ ప్రజలు యువకులు శుభాకాంక్షలు తెలియజేశారు

# రెగ్యులర్ డీ.ఎం.ఈ నీ నియమించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు : డాక్టర్ ఎం.రాజీవ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-



గతంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఈ) పదవికి రెగ్యులర్ నియామకం లేకుండా ఇంచార్జ్ డిఎంఈల ఆధ్వర్యంలోనే వ్యవహారాలు నడపడం వల్ల కొన్ని పరిపాలనా సమస్యలు ఉత్పన్నమయ్యాయి. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ, అర్హతలు, సీనియర్ లిస్ట్ ఆధారంగా ప్రథమ స్థానంలో ఉన్న డాక్టర్ నరేంద్ర కుమార్‌ను రెగ్యులర్ డిఎంఈగా నియమించడం హర్షణీయం.ఈ నిర్ణయం ప్రభుత్వ నిబద్ధతను మాత్రమే కాకుండా, మెడికల్ డిపార్ట్మెంట్‌లో పారదర్శకత, సమర్థత, స్థిరత్వాన్ని పెంచే దిశగా అడుగు అని చెప్పవచ్చు. ఇది వైద్య రంగంలో నాణ్యతను మెరుగుపరచడానికి ఉద్యోగులలో నమ్మకాన్ని పెంపొందించడానికి ఉపయోగపడుతుంది.కొత్తగా ఎంపికైన డీఎంఈ డాక్టర్ నరేంద్ర కుమార్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు పరిష్కార మార్గం చూపే దిశగా, పూర్తి పారదర్శకతతో రెగ్యులర్ డీఎంఈ నియామకాన్ని చేపట్టిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహకి డాక్టర్ ఎం.రాజీవ్ కృతజ్ఞతలు తెలిపారు.

# రుణమాఫీ కాలేదని బ్యాంకు వద్ద రైతుల ఆందోళన.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 24:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,దొంతి గ్రామంలోని యూనియన్ బ్యాంకు ముందు గుండ్లపల్లి గ్రామానికి చెందిన 120 మంది అర్హులకు రైతులకు రుణమాఫీ కాలేదని నిరసన తెలిపారు. రుణమాఫీ దేవుడు ఇంటి ఎరుగు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఆసరా పింఛన్లను రుణమాఫీ కింద పట్టుకోవద్దని బ్యాంకు వారిని రైతులు కోరినారు. అలాగే రుణమాఫీ అయ్యేవరకు ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని రైతులు అన్నారు. ఈ కార్యక్రమంలో గోగ్రే వెంకట్ రెడ్డి, తాటి కృష్ణయ్య, పెంజర్ల శ్రీనివాస్, వంచ సత్యనారాయణ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, మల్లారెడ్డి,వినోద్ ముదిరాజ్, నర్సింలు యాదవ్, తల్లా కృష్ణ, శ్రీనివాస్, సదా రవి, లక్ష్మారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీధి దీపాలు అందజేసిన వెంకటరామిరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 24:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,పోతులబోగూడ గ్రామంలో గత కొన్ని రోజుల క్రింద గ్రామస్తులు అందరూ కలిసి శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి కి పోతులబోగూడ గ్రామస్తులు గ్రామంలో రాత్రి సమయంలో వీధి దీపాలు లేక ఇబ్బంది అవుతుందని చెప్పడంతో తన సొంత నిధులతో అక్షరాల 15, 000 వేల రూపాయలు గల వీధి దీపాలు శుక్రవారం గ్రామస్తులకు అందజేయడం జరిగింది. గ్రామస్తులు అందరు కలిసి వెంకటరామిరెడ్డి కి మర్యాదపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ప్రవీణ్, విశ్వనాథం, గ్రామస్తులు సివిఆర్ యూత్ సభ్యులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# భువనగిరి లో మైనారిటీ గురుకుల పాఠశాల అండ్ కళాశాల అడ్మిషన్లు ప్రారంభమైనవి.

భువనగిరి జనవరి 24 ప్రజా గొంతుక ప్రతినిధి.



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాల అండ్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు జరుగుచున్నయని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ గండ్ర శ్రీకాంత్ ప్రిన్సిపాల్ తెలపడం జరిగింది అడ్మిషన్లలో భాగంగా శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోతుకుంట గ్రామంలోని మైనార్టీ విద్యార్థుల ఇంటి దగ్గరికి వెళ్లి వారి యొక్క ఆధార్ కార్డు ఫోటో , బోనఫైడ్ తీసుకొని ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది యాదాద్రి భువనగిరి జిల్లా మైనార్టీ పిల్లలు 5%ష్ట్ర ఎశ్రీఖంంఁ శీ శ్రీష్ట్ర ఎశ్రీఖం౦౦% అడ్మిషన్లు కలవు వీటిని ఆన్లైన్లో కూడా అప్లై చేసుకోగలరని ఆ స్కూలు ఇంగ్లీష్ ఉపాధ్యాయు లు అంతటి బాలరాజ్, మరియు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ కొండాపురం శ్రీనివాస్ ఈ అవకాశం వినియోగించుకోవాలని జిల్లా ప్రజలను కోరడం జరిగింది

# నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి గారి సారధ్యంలో ..,

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి , 24 జనవరి 2025 ( ప్రజా గొంతుక ).లబ్దదారులు మేడి వీరమ్మ... ఇంటి వద్దకే సీఎం సహాయ నిధి

చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామనికి చెందిన.. మేడి వీరమ్మ కు శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి గారు మంజూరు చేసిన సీఎం సహాయ నిధి.... 60.000 రూపాయలు అందించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి. ఈ కార్యక్రమంలో పాపయ్యపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కంచ ప్రభాకర్. ఉప్పరి వీరస్వామి. ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు కన్నం సందీప్. తాళ్ల సమ్మయ్య. మేడి సంతోష్. కుండే భద్రయ్య అబ్బ దాసి యాకయ్య. ముగ్రి వీరస్వామి. కన్నం కుమార్. మేడి సాయి. వినోద్. మహేందర్. కంచ అశోక్ కొమురయ్య. మేడి రాము కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# 14వ వార్డులోడ్రైనేజీ పనుల నిర్మాణానికి శంకుస్థాపన వార్డు కౌన్సిలర్ గడ్డం విజయలక్ష్మి రాజు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శుక్రవారం



క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులో 3.64 లక్షల రూపాయల జనరల్ ఫాండ్ నిధులతో నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు వార్డు కౌన్సిలర్ గడ్డం విజయలక్ష్మి - రాజు కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి మాట్లాడుతూ వార్డు ప్రజల సౌకర్యార్థం అనేక అభివృద్ధి పనులను పది సంవత్సరాల కాలంలో పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజల కోసం ఐదు సంవత్సరాలు వార్డు మెంబర్,ఐదు సంవత్సరాలు కౌన్సిలర్గా నిరంతరం అభివృద్ధి కోసం కట్టుబడి పని చేసినట్లు చెప్పారు. పది సంవత్సరాలు సహకరించిన వార్డు ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. అనంతరం వార్డు ప్రజలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి,భాగ్యలక్ష్మి,లలితా,కవిత,చెరాలు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ క్షేమం కోసమైన హెల్మెట్ ధరించి వాహనం నడపండి.

జిల్లా ఎస్పి . డి . ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీకి మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్ ఐఏఎస్, మరియు జిల్లా ఎస్పి . ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్, ముఖ్య అతిధిలుగా హజరయి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఐఏఎస్,మరియు జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్, పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ సమీకృత కలెక్టర్ కార్యాలయం నుండి వెల్కమ్ బోర్డు మీదుగా తిరిగి చివరకు సమీకృత కలెక్టర్ భవనం వద్ద ముగింపు అయినది. ఈ సందర్బంగా జిల్లా ఎస్పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ మాట్లాడుతూ...మెదక్ జల్లాలోనే సుమారుగా ఒక సంవత్సరంలో 320 మంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తూన్నారు అని అన్నారు అంటే సుమారుగా రోజుకు ఒక్కరు చొప్పున రోడ్డు ప్రమాదం లో మరణిస్తూన్నారు అని అన్నారు. అధే విదంగా దేశం మొత్తం లో ఒక సంవత్సరంలో 1 లక్ష 50 వేల మంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తునారు అని అన్నారు. రోడ్డు ప్రమాదలకు గురి ఆయీ మరణించిన వారిలో 20 నుండి 40 సంవత్సరాల వయస్సు గల వారే ఎక్కువ ఉన్నారు. ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారణ లో బాగస్వామ్యం కావాలని అన్నారు. తల్లిదండ్రులు లక్షల విలువైన బైక్ ను కొనిస్తునారు కానీ తన కుమారుడి ప్రాణాని కాపాడే హెల్మెట్ ను మాత్రం దరించి డ్రైవింగ్ చేయాలనే విషయన్ని చెప్పలేకపోతున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, హెల్మెట్ ధరించడం అలవాటుగా మార్చుకోవాలని, ద్విచక్ర వాహన ప్రమాదాల్లో అధికంగా తలకు గాయాలు అయి వాహనదారుడు మరణిస్తున్నాడని, ప్రతి వాహన దారుడు క్షేమంగా వారి గమ్య స్థానాలకు చేరుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని, తమ మీద ఆధారపడి జీవిస్తున్న మీ కుటుంటుంబ కోసమైన ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపడం అవసరమని తెలియజేసారు.ఈ కార్యక్రమములో జిల్లా ఆధానపు కలెక్టర్ నగేష్, మరియు జిల్లా రవాణాశాఖాధికారి,ఆర్. వెంకట స్వామి గారు మెదక్ డిఎస్పి, ప్రసన్న కుమార్. సాయిుదళ డిఎస్పి, రంగ నాయక్,మరియు ఎస్బీ ఇన్స్పెక్టర్. సందీప్ రెడ్డి, మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు,మరియు ఎస్ఐ లు ఆర్ఎస్ఐ లు పాటు రోడ్డు రవాణా శాఖ, పోలీసు శాఖ చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ మహా గర్జనను విజయవంతం చేయండి

బీసీ ఆజాది సైకిల్ యాత్ర కన్వీనర్ బత్తుల సిద్దేశ్వరులు ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (జనవరి 24)



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో బీసీ ఆజాది సైకిల్ యాత్ర కన్వీనర్ బత్తుల సిద్దేశ్వరులు 6వ రోజు యాత్రలో భాగంగా శాయంపేట మండల కేంద్రంలో చేరుకోగా తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షులు తీన్మార్ జై వారికి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా బత్తుల సిద్దేశ్వరులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించుకుంటే పల్లెలలో బీసీలను గెలిపించుకోవాలన్నారు మరియు చాపర్తి కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 2 ఆదివారం ఆర్ట్స్ కాలేజీ హనుమకొండ ఆచార్య జయశంకర్ ప్రాంగణంలో ఓరుగల్లు బీసీ మహా గర్జన యుద్ధభేరి వారి బహిరంగ సభ కు పల్లె పల్లె గడపగడప నుండి బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని బీసీల ఆత్మగౌరవమైన రాజ్యాధికార దిశగా బీసీలు బీసీల కోసం యుద్ధం చేసి రాజ్యాధికారం సాధించుకున్నప్పుడే బీసీలకు నిజమైన ఆత్మ గౌరవం అని పిలుపునిచ్చారు తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు తీన్మార్ జయ్ మాట్లాడుతూ యువకులు విద్యావంతులు మహిళలు సభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇందు బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతం సతీష్ ఆజాది అంబే స్థానిక బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, తెలంగాణ కొమురయ్య, తీన్మార్ మల్లన్న టీం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జేపీ ధర్గాను దర్శించుకున్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు
బాబాకు ప్రత్యేక ప్రార్థనలు చేసిన కాంగ్రెస్ నాయకులు ప్రజా గొంతుక / షాద్ నగర్



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం శుక్రవారం పవిత్ర పుణ్యక్షేత్రం హజరత్ జహంగీర్ పీర్ దర్గాను సందర్శించారు. ఈ కార్యక్రమం నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.కార్యక్రమానికి తాలూకా ఉపాధ్యక్షులు నేదునూరి శ్రీను, కేశంపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగిల్ల భాస్కర్, ఉమెంతల అనంతయ్య, కొస్గి యాదగిరి, రవి కుమార్, నాగి సాయిులు, అనిల్, నరేందర్ వంటి నాయకులు, సీనియర్ నేతలు కొమ్ము కృష్ణ, ప్రభు, జంగారి రవి, మాజీ సర్పంచ్ స్వామి, ఎర్రోళ్ల జగన్, జానిగ శివ, రాజేందర్, భీమయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.ప్రత్యేక ప్రార్థనల అనంతరం, రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకు బాబా ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు విశేషంగా పాల్గొని తమ భక్తిని వ్యక్తం చేశారు.

# 11వ వేజ్ బోర్డు దిగిపోయిన సింగరేణి రిటైర్మెంట్ కార్మికులకు రివైజ్డ్ పెన్షన్ వెంటనే చెల్లించాలని

రిటైర్మెంట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అర్థ నగ్న ప్రదర్శన. ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శుక్రవారం





సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం సమావేశం రాముని చెరువు కట్టపై నిర్వహించినారు.ఈ సమావేశంలో జూలై 2021 నుంచి అమలైన 11వ వేజ్ బోర్డు ఒప్పందానికి సంబంధించిన వేతనాలపై పెరిగిన రివైజ్డ్ పెన్షన్ ను 11వ వేజ్ బోర్డు కాల పరిమితిలో దిగిపోయిన దాదాపు వేలాది మంది రిటైర్డ్ కార్మికులకు రివైజ్డ్ పెన్షన్ వెంటనే చెల్లించాలని సింగరేణి రిటైర్మెంట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించినారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సంవత్సరాలు గడుస్తున్న రివైజ్డ్ పెన్షన్ చెల్లింపులో సింగరేణి అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టినారు. ఇకనైనా జాప్యం చేయకుండా 11వ వేజ్ బోర్డు కాల పరిమితిలో దిగిపోయిన రిటైర్మెంట్ కార్మికులకు రివైజ్డ్ పెన్షన్ వెంటనే ఏరియర్స్ చెల్లించాలని ఈ సమావేశంలో డిమాండ్ చేసినారు. లేనియెడల సింగరేణి లోని అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు, గోదావరిఖనిలోని సీఎం పిఎఫ్ కార్యాలయం ముందు సింగరేణి రిటైర్మెంట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున శాంతియుతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.గత సంవత్సరం సింగరేణి వ్యాప్తంగా జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో పోటీ చేసిన ప్రతి కార్మిక సంఘం గెలిచిన నెలలోగానే పెరిగిన పెన్షన్ వాటి తాలూకా బకాయిలు ఇప్పిస్తామని హామీ ఇచ్చిన సంవత్సరాలు గడుస్తున్న రివైజ్డ్ పెన్షన్ ఇప్పించడంలో జాప్యం ఎందుకు అవుతున్నదో గుర్తింపు ప్రాతినిధ్య కార్మిక సంఘాలు రిటైర్మెంట్ కార్మికులకు జవాబు చెప్పాలని కోరినారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా సింగరేణి రిటైర్మెంట్ కార్మిక సంఘం అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య,ప్రధాన కార్యదర్శి పూజారి నర్సయ్య,ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓరం రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యులు నారాయణరాజు, ఆడిచర్ల రాజేశం,రామస్వామి నాయకులు ఒడ్డే పోషం,బిల్ల మల్లయ్య, ఎం కుమారస్వామి,అంకం చంద్రయ్య,రౌతు నర్సయ్య, ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిది)



ఈ నెల26 న గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.కలెక్టర్ కార్యాలయంలోనీ కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా శకటాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, అధికారులకు ప్రశంసా పత్రాలు అందించడానికి ఈ రోజు వరకు జాభితా ఇవ్వాలని సూచించారు.వేడుకలకు సంబంధించి ప్రోటోకాల్ పాటిస్తూ అతిధులు కూర్చోడానికి అనువుగా షామియానాలు, కుర్చీలు ఏర్పాటు చేయాలని, స్టేజ్ ఏర్పాట్లు, త్రాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను సంబంధిత శాఖ అధికారులు పోలీస్ పెరెడ్ గ్రౌండ్ లో పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లా ప్రగతి సందేశమును తయారు చేయాలని, స్టాళ్లను ఏర్పాటు చేయాలని అదికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో దేశభక్తి గీతాలపై నృత్య ప్రదర్శనలు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల చే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డిపిఆర్వో ను, డీఈఓను కలెక్టర్ ఆదేశించారు. వేడుకల సందర్భంగా అంబులెన్సులు, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు. గ్రౌండ్ లో పారిశుద్ధ్య.కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

అతి వేగం నియత్రించాలి వెహికల్ కు పూర్తి పత్రాలు కల్గి ఉండి డ్రైవింగ్ చేయాలి
బైక్ పై హెల్మెట్ లేకుండా ప్రయని%శీ%చవద్దు రోడ్డు భద్రతా వారోత్సవాల బైక్ ర్యాలీ ప్రారంభోత్సవం లో
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)



స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు రోడ్డు భద్రతా వారోత్సవాల లో బాగంగా బైక్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించలని,అతి వేగం నియంత్రించాలని, వాహనా దారులు అన్ని పత్రాలను కల్గి ఉండాలని, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయొద్దన్నారు. మెదక్ జిల్లాలో హెల్మెట్ లేనిదే పెట్రోల్ పంపులో ఇక పెట్రోల్ పోయారు దీనికి సంబంధించి మార్గదర్శకాలు తయారుచేసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల అనంతరం త్వరలో జిల్లాలో ప్రవేశపెట్టనున్నట్లు మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.రోడ్డు భద్రత మాసఉత్సవాలలో భాగంగా మెదక్ కలెక్టరేట్ నుండి వెల్కమ్ బోర్డు వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫోర్ వీలర్ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ సీటు బెల్టు పెట్టుకోవాలనీ విజ్ఞప్తి చేశారు ప్రతి ఒక్క వాహనానికిఇన్స్యూరెన్స్ చేసుకోవాలని పేర్కొన్నారు..మద్యం తాగి వాహనాలు నడపరాదనీ కోరారు ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి దూరం అవుతారని చెప్పారు..పోలీసులు వాహనాలు తనిఖీ చేసినప్పుడు కిలోమీటర్లు మేర వాహనలు ఆపుతున్నారనీ వాహనలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని పేర్కొన్నారు..వాహనలు నడిపే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాడం వలన రోడ్ ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# శ్రీ మైసమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన

ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ నరేందర్
ప్రజా గొంతుక /షాద్ నగర్



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం 23వ వార్డు లక్ష్మీనరసింహ కాలనీలో గల శ్రీ మైసమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం పుష్య మాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం పట్టణ సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, షాద్ నగర్ మున్సిపాలిటీ చైర్మన్ కొందూటి నరేందర్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు భారీ బాణాసంచా కాల్చి ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికారు.పుష్య మాసం ప్రత్యేక పూజల ఆనవాయితీని కొనసాగిస్తూ, ఈ వేడుకను ప్రతి ఏటా వైభవంగా నిర్వహిస్తున్నామని మలగారి సత్యనారాయణ తెలిపారు. పూజల అనంతరం భక్తులందరికీ అన్నదానం నిర్వహించి, ముఖ్య అతిథులను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్. కైలాస్ నాథ్, ఆర్. విజయ్, శ్రీశైలం, కుమార్, ఆర్. ప్రసాద్, భూషణ్, నరేష్, మల్లేష్, అగ్గనూరు రాజు, వజ్రం, నరసింహ, గాంధీనగర్ కాలనీకి చెందిన కోటిలింగం గౌడ్, శేరి శ్రీనివాస్ రెడ్డి, ఏ. అభిలాష్, పి. ప్రవీణ్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.అమ్మవారి కృపతో రాష్ట్ర ప్రజల సంక్షేమం కోరుతూ, ఈ కార్యక్రమం విశేషంగా జరిగింది.

# పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల్లోఉండేనాయకులపైగౌరవం

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ... ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ లో మంచినీటి ఎద్దడి తగ్గించడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలతో కార్పొరేషన్ ను ఎంతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ చివరి సర్వసభ్య సమావేశానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ..... గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ మార్గదర్శకత్వంలో, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంపూర్ణ మద్దతుతో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి మోడ్రన్ కార్పొరేషన్ గా అభివృద్ధి పరచామని అన్నారు. పదవీకాలం అనేది తాత్కాలికమని, పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలతో మమేకమై ప్రజల్లో ఉన్నప్పుడే రాజకీయంగా వివిధ స్థాయిలో ఎదగగలమని అన్నారు. ప్రజా ప్రతినిధి అంటే పదవులతో సంబంధం లేకుండా నిత్యం ప్రజాసేవకై పాటుపడాలన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు నుంచి కార్పొరేటర్లుగా పనిచేసి ఐదేళ్లు పూర్తి చేసుకుంటున్న పాలకవర్గం సభ్యులకు నా శుభాకాంక్షలు.రానున్న రోజుల్లో కూడా కార్పొరేషన్ అభివృద్ధికై అందరూ పనిచేయాలన్నారు. అనంతరం నిజాంపేట్ కార్పొరేషన్ అభివృద్ధికై అహర్నిశలు కృషిచేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సేవల గురించి పలువురు కార్పొరేటర్లు మాట్లాడుతూ మంచినీటి కొరతతో అల్లాడిన నిజాంపేట్ కార్పొరేషన్ కు కేసీఆర్ మానస పుత్రిక అయిన "మిషన్ భగీరథ" ద్వారా నీటి ఎద్దడిని తీర్చేందుకు ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పటికీ మరువలేమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒక విజన్ తో పనిచేసే విజనరీ నాయకులు, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అని అన్నారు. ఇంట్లో ఎవరైనా కాలం చేస్తే దహన సంస్కారాలు నిర్వహించేందుకు ఇక్కడి నుంచి కూకట్ పల్లి వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉండేదని కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వైకుంఠధామాల నిర్మాణంతో ప్రజల కష్టాలను తీర్చిన గొప్ప నాయకులు ఎమ్మెల్యే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సాబేర్ అలి, మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు, కో- ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హాలియా మున్సిపాలిటీలో 12వార్డు సభ విజయవంతం

( ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం: జనవరి :24



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ లక్షయ స్కూల్ గ్రౌండ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనలోని భాగంగా వార్డు సభను 12వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ చింతల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ కమిషనర్ యం.రామ దుర్గారెడ్డి మరియు మున్సిపాలిటీ చైర్మన్ సలహాదారులు ఎడవల్లి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# హాలియా మున్సిపాలిటీలో 4, 8,12, వ వార్డులలో సభలు విజయవంతం

కమిషనర్, పురపాలక సంఘం, హాలియా

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం: జనవరి :24







నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని,ప్రజా పాలనలో పారదర్శకతను పెంపొందించుటకు మరియు లబ్ధిదారుల ఎంపికను సమర్థంగా నిర్వహించుటకు వార్డు సభలు నిర్వహించబడ్డాయి (24.01.2025) వార్డు 4,వార్డు 8, వార్డు,12వ,వార్డు సభలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సంబంధిత వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు సలహాదారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్లు పుర ప్రముఖులు, మున్సిపల్ మేనేజర్, మున్సిపల్ వార్డు అధికారులు,టీమ్ లీడర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. లబ్ధిదారుల ఎంపిక, అర్హతలు, అవసరమైన పత్రాలు,ప్రభుత్వ పథకాల వివరాలను ప్రజలకు వివరణాత్మకంగా తెలియజేశారు.ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను, అభిప్రాయాలను వ్యక్తపరిచారు. మున్సిపాలిటీ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని,తమ అవసరాలను, సమస్యలను అధికారులకు తెలియజేయవలసిందిగా కోరడమైనది.

# ప్రైవేట్ ఆసుపత్రిల దోపిడీకి అడ్డుకట్ట వెయ్యాలి

సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్ ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



ఇటీవల సరూర్ నగర్ కొత్తపేట్ అల్కానందా హాస్పిటల్ లో వెలుగు చూసిన కిడ్నీ రాకెట్ దోపిడీని నిరసిస్తూ శుక్రవారం సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఐడిపిఎల్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో నగరంలో ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటలు ప్రభుత్వాన్ని గాని, ప్రజలను కానీ లెక్కచేయకుండా ప్రతి చిన్న జబ్బుకు కూడా లక్షల రూపాయలు వసూలు చేసుకుంటూ ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేస్తున్న సందర్భాలు నిత్యం మన ముందు కనిపిస్తూనే ఉన్నాయని , కానీ ప్రభుత్వము, ప్రభుత్వ అధికారులు ఆయా ఆస్పత్రి యాజమాన్యాల యాజమాన్యాలపై ప్రేమను చూపిస్తూ మోసపోయిన ప్రజలను పట్టించుకోవట్లేదని దాని పర్యావసరమే నేడు సరూర్ నగర్ కొత్తపేట్ అలకానంద హాస్పిటల్లో కిడ్నీ దందాల వ్యవహారం వెలుగు చూసిందని దీనికి ప్రధాన కారణం అధికారుల పర్యవేక్షణ లేకపోవడమేనని సిపిఐ నాయకులు అన్నారు. కావున ఇప్పటికైనా ప్రజలు కానీ, సంస్థలు కానీ ఆసుపత్రిలో జరిగిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని లేకపోతే ఇలాంటి సంఘటనలే పునరావృతం అవుతాయని అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడాల్సినటువంటి వైద్యులు ఆసుపత్రి యాజమాన్యాలు డబ్బు వ్యామోహంతో వారి విధులను నిర్వర్తించకుండా కేవలం డబ్బులు వసూళ్ల పైన దృష్టి పెడుతున్నారని కావున అన్ని ఆసుపత్రులను ప్రభుత్వం నియంత్రణలోకి తీసుకోవాలని సిపిఐ గా డిమాండ్ చేశారు.రానున్న రోజుల్లో అన్ని ప్రాంతాలలో ప్రైవేట్ ఆస్పత్రిలో చేస్తున్నటువంటి దోపిడీపై సిపిఐ గా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్,నరసయ్య, ఎమ్మెస్ రెడ్డి, ఇమామ్, వంశీ, సామెల్, యాదగిరి, మహేష్, మజ్జగిరి, కృష్ణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో క్రియాశీల నాయకుడు స్వర్గీయ పరిటాల రవి

– కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్లో స్వర్గీయ పరిటాల రవి 20వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిటాల రవి మంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకు చేసిన సేవలు గొప్పవని కొనియాడారు..అలాగే పేద ప్రజలకు అండగా నిలిచిన ప్రజా నాయకుడు పరిటాల రవి అని అన్నారు... వారి సేవలు ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో మెదులుతాయి అన్నారు..ఈ కార్యక్రమంలో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ జెట్టి కుసుం కుమార్, టీపిసీసీ జనరల్ సెక్రటరీ నర్సిరెడ్డి భూపతిరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజవర్గం ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి, కూకట్ పల్లి నియోజవర్గం ఇంచార్జ్ బండి రమేష్ లతో పాటు బండి శ్రీనివాస్ గౌడ్, పులి సందీప్, మోతి శ్రీనివాస్ యాదవ్, అర్వ వెంకట్, గుమస్తా మధు, ప్రభాకర్ రెడ్డి నిర్వాహకులు నీలపాటి కరుణాకర్ రావు, సుందూరి అనంత చౌదరి, అంతయ్య, శశి, కోటేశ్వరరావు, వంశీ, రమేష్, శివాజీ, పరిటాల రవి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి మరో మహిళతో అక్రమ సంబంధం ఉందని స్నేహితులతో కలిసి తండ్రిని చంపిన కొడుకు

ఇందారంలో ఘటన హంతకులు గంజాయి మద్యం మత్తులో ఉన్నట్టు అనుమానాలు ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా




ఇందారంలో గురువారం అర్ధరాత్రి ఆవిడపు రాజయ్య 45 వృత్తి రీత్యా ఆటో డ్రైవర్ దారుణ హత్యకు గురి అయ్యాడు కొడుకు సాయి సిద్ధార్థ్ తన స్నేహితుల తొ ఇందారం గ్రామానికి చెందిన వినయ్ శ్రీరాంపూర్ కు చెందిన సందీప్. తొ మెడ కోసి అతికిరాతనంగా హత్య చేసినారు హత్యకు గురైన రాజయ్య నిత్యం మద్యం తాగి భార్యను వేధించేవాడని అలాగే అదే గ్రామానికి చెందిన పరాయి మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని గొడవ పెడుతుండేవాడని ఈ విషయంపై తండ్రి తల్లి కొడుకుల మధ్య గొడవలు జరుగుతూ ఉండేవని హత్య జరిగిన రాత్రి మృతుడి భార్య ఇంట్లో లేకపోవడంతో అదే అదనుగా చూసి కొడుకు రాత్రి ఒంటిగంట సమయంలో హత్య చేసి జైపూర్ పోలీస్ స్టేషన్ లో లొంగిపోయినాడు సమాచారం తెలుసుకున్న జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించినారు స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకున్నారు సీఐ రవీందర్ ఎస్సై శ్రీధర్ పాల్గొన్నారు

# ఆత్మస్థైర్యం,ఆత్మవిశ్వాసం బాలికలలో ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుతారు


## ప్రపంచంలో కల్మషం లేనిదీ తల్లి ప్రేమ మాత్రమే..ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):







పురుషులతో మహిళలు అన్ని రంగాల్లో సమానంగా దూసుకెళ్తున్న ఈ సమాజంలో మహిళలు తమ పట్ల తాము ఆత్మస్థైర్యం,ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం రోజున హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారిని జయంతి ఆధ్వర్యంలో జరిగిన భేటీ బచావో భేటీ పడవో దశాబ్ది ఉత్సవాలు మరియు జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి,జిల్లా కలెక్టర్ పి.ప్రవీణ్యతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మహిళలను వంటింటికే పరిమితం చేసే భావనను తొలగించి బాల్య వయస్సు నుంచే బాలికలు అన్నింటిలో రాణించగలరనే నమ్మకాన్ని కల్పించాలని అన్నారు.తమను తాము చిన్నగా ఉహించుకుంటూ ఇంకా చాలా రాష్ట్రాల్లో మహిళలు ముందుకు రావడంలేదని మన వరంగల్ జిల్లా అంటే రాణి రుద్రమదేవి పౌరుషం,పోరాట పటిమకి నిదర్శనం అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు.వరంగల్ జిల్లాలో జిల్లా స్థాయి నుంచి కింది స్థాయి వరకు ప్రధాన పదవి బాధ్యతల్లో మహిళలే ఉన్నారని,రాజకీయంగా కూడా జిల్లాలో మహిళలే అధికమని గుర్తు చేశారు.దేశ ప్రపంచ దేశాల్లో జరిగే క్రీడాలలో,పోటీ పరీక్షలలో,పాఠశాల,ఉన్నత విద్య లలో కూడా మహిళలు ప్రత్యేకంగా నిలుస్తున్న విషయం మనమందరం గర్వంగా చెప్పుకోవాలని తెలిపారు.బాలికలకు సమాజంలో జరుగుతున్న హేచ్చు తగ్గులను,మారుతున్న వ్యవస్థ పట్ల ప్రత్యేక అవగహన కల్పించాలని అధికారులను సూచించారు.ప్రపంచంలో కల్మష్మం లేని ప్రేమ కేవలం అమ్మ దగ్గరే ఉంటుందని మానవ సృష్టిలో మహిళలే కీలకమని అన్నారు.ఈ సందర్భంగా జాతీయ బాలికల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఈ సి మెంబర్ ఇ.వి శ్రీనివాస్ రావు,స్థానిక కార్పొరేటర్ నల్ల స్వరూప రాణి,డి ఈ ఓ వాసంతి,డి హెచ్%ఊ% హెచ్ ఓ అప్పయ్య,ఆర్ జె డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలిక దినోత్సవం-2025,జాతీయ రోడ్డు భద్రత మహోత్సవంలో పాల్గొన్న మంత్రి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



జాతీయ బాలిక దినోత్సవం–2025జా,తీయ రోడ్డు భద్రత మహోత్సవం–2025(ఈ నెల 1 నుండి 31 వరకు)ను పురస్కరించుకొని బల్దియా పరిధి 41వ డివిజన్ శంభునిపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించిన రాష్ట్ర దేవాదాయ అటవీ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ...ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద,అదనపు కలెక్టర్ సంధ్య రాణి,41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్,డి ఆర్ ఓ విజయలక్ష్మి,డి డబ్ల్యూ ఓ రాజమణి,డి ఈ ఓ జ్ఞానేశ్వర్,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,ఎం వి ఐ జయపాల్ రెడ్డి బల్దియా అదనపు కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ బిజెపి కుట్రపూరితంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును బదనం చేయాలని చూస్తున్నారు

ఇకనైనా అసత్య ఆరోపణలు మానుకోవాలి కాంగ్రెస్ నాయకులు ప్రజా గొంతుకా న్యూస్ మంచిర్యాల జిల్లా శుక్రవారం





హాజీపూర్ మండలంలోని నంనూర్ గ్రామంలో ప్రభుత్వ ఫించన్ తీసుకున్న లబ్ధిదారులు స్వచ్ఛందంగా ఇంటి పన్ను చెల్లిస్తే బీజేపీ, బీఆరెస్ రాద్ధాంతం చేయడం శోచనీయమని కాంగ్రెస్ పార్టీ మీడియా సమావేశంలో వేంపల్లి మాజీ సర్పంచ్ దేగ బాపు, మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి నంనూర్ ఘటన వాస్తవాలను వివరించారు. గత నెలలో ప్రభుత్వం మంజూరు చేసిన ఫించన్ డబ్బులు లబ్ధిదారులకు ఇవ్వగా ఇంటి పన్ను బకాయిలు ఉన్నాయని గ్రామ కార్యదర్శి చెప్పడంతో వెంటనే ఇంటి పన్ను చెల్లించారని తెలిపారు. గత నెలలో ఘటన జరిగితే రెండు రోజుల నుంచి ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును బద్ నామ్ చేయడానికి బీజేపీ, బీఆరెస్ కుట్ర చేశాయని ఆరోపించారు. ఎమ్మెల్యే దృష్టికి రావడంతో గ్రామ అధికారిని సస్పెండ్ చేస్తూ విచారణ జరపాలని డీఆర్ డీ ఏ అధికారులను ఆదేశించారని తెలిపారు. విచారణలో ఒక్కరు మాత్రమే గ్రామ అధికారికి వ్యతిరేకంగా చెప్పగా మిగతా వాళ్ళు తామే స్వచ్ఛందంగా ఇంటి పన్ను బకాయిలు చెల్లించామని తెలిపారని చెప్పారు. గ్రామ అధికారులు గ్రామ పంచాయతీ అభివృద్ధి, నిర్వహణలో భాగంగా ఇంటి పన్ను బకాయిల గురించి ప్రస్తావించారని అధికారుల విచారణలో వెలుగులోకి వచ్చిందని తెలిపారు. కొంత మంది గ్రామాధికారులపై తప్పుడు పనులు చేయాలని ఒత్తిడి తెచ్చినా చేయకపోవడం వల్ల కక్షకట్టి గత నెల లో జరిగిన విషయాన్ని ఈనెలలో వెలుగులోకి తేవడం దురుద్దేశపూరితం కాదా అని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అవినీతిని సహించరని ఎల్లవేళలా ప్రజల పక్షాన నిలుస్తారని అన్నారు. ముఖ్యంగా రైతులకు ఎలాంటి అన్యాయం జరిగినా సహించరని అందుకు ఉదాహరణ గత ప్రభుత్వంలో తరుగు పేరుతో దళారులు దోచుకుంటే ఎమ్మెల్యే కాగానే తరుగు పేరు లేకుండా చేశారని గుర్తు చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు , అభివృద్ధి పనులు ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నాడని అన్నారు. ఇవన్నీ గిట్టని విపక్షాలు ఎమ్మెల్యే ను బద్నాం చేయడానికి అసత్యపు ఆరోపణలు కుట్రపూరిత చర్యలకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. విపక్షాలకు ప్రజల్లో ఆదరణ లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు ను పరామర్శించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



ఉత్తరాఖండ్ పర్యటనలో అస్వస్థకు గురైన గుండెకు శాస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ లో మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ను వారి నివాసంలో పరామర్శించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.ఈ సందర్భంగా వారి ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ బాలమల్లు, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తాజా మాజీ జడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 24 :



మెదక్ జిల్లా.శివంపేట మండలం,నవాబుపేట గ్రామానికి చెందిన శర్వాణి కిష్టమ్మ అనారోగ్యం బాగా లేక మృతి చెందడం జరిగింది ఈ విషయం తెలిసిన వెంటనే ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయలు బి ఇంద్రేష్ ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యస్.భాస్కర్ యస్. సత్యనారాయణ యస్. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..









## ఉచిత పశు వైద్య శిబిరం రైతులు సద్వినియోగం చేసుకోవాలి

వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

శుక్రవారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ,వర్ధన్నపేట ఆధ్వర్యంలో నందనం గ్రామం,ఐలోని మండలం నందు ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంను ఉద్దేశించి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ....వర్ధన్నపేట మార్కెట్ పరిధిలో మూడు మండలాలు కలవు ఈ మూడు మండలాల్లో ఏదైనా ఒక గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకొనుటకు గాను బడ్జెట్ కెటాయించనైనదని,మిగిలిన రెండు మండలాల్లో త్వరలోనే పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని.రైతులు ఇట్టి దానిని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో బండి సంపత్(సభ్యులు)కర్ర మాలతి(సభ్యులు)మార్కెట్ సిబ్బంది మరియు మండల సత్యం(మాజి ఎంపీటీసీ)కాగిత ఏకాంబరం(మాజీ వార్డ్ మెంబర్)న్యాలమ్ సంపత్,(మాజి వార్డ్ మెంబర్)చెవు సమయ్య(గ్రామపాటి ఉపాధ్యక్షులు)బుర్ర కుమారి,పిట్టల రాజు, రైతులు తోటకురి సోమయ్య,పెసరి సంపత్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి.యూసుఫ్(తబ్బు)
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులను గుర్తించడానికి డివిజన్ లో వార్డు సభల ద్వారా ఎంపిక చేస్తున్నందున 41వ డివి జన్ లో అర్హులైన వారు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి.యూసుఫ్(తబ్బు)ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....41వ డివిజన్ లోని ఎస్సీ కాలనీ,శంభునిపేట్,విశ్వనాథ్ కాలనీ,బక్షిమల్ల,కాశికుంట,లలో ఉన్న ప్రజలకు తెలియజేయునది ఏమనగా అదేవిధంగా 41వ డివిజన్ లో ఉన్న అర్హులైన ఎవరైనా అనువార్య కారణాలవల్ల రాలేకపోయిన వారు అర్హులైన వారు వరంగల్ మున్సిపాలిటీలో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.అదేవిధంగా 41వ డివిజన్ ప్రజలు రేషన్ కార్డ్,ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు,చేసుకునే వారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన

– కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ... ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ 26వ వార్డులో శుక్రవారం సొంత నిధులతో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ గుడి ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ.అనంతరం వార్డులోని నూతనంగా నిర్మించబోయే కమాన్ బీరప్ప ఆలయం వద్ద నిర్మించనున్న ఆలయ మెట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి వార్డులో పర్యటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... గడిచిన ఐదు సంవత్సరాలలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ల సహాయ సహకారాలతో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో 24 వ వార్డు కౌన్సిలర్ అర్కల అనంత స్వామి ముదిరాజ్, 24 వ వార్డు ప్రెసిడెంట్ గండిగూడెం రమేష్ ముదిరాజ్, మరియు కుర్మ సంఘం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులుగా దాసరి ప్రకాష్ తీగుళ్ల శ్రీనివాస్ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ 24వ మండల మహాసభ లో చౌటుప్పల్ లో నిర్వహించడం జరిగింది మహాసభలలో మండల అధ్యక్ష కార్యదర్శులు గా దాసరి ప్రకాష్ తీగుళ్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు వారు మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో ఉన్న విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామన్నారు.ప్రధానంగా చౌటుప్పల్ మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం మరియు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. అదేవిధంగా మోడల్ స్కూల్ నుండి చౌటుప్పల్ హైవే వరకు సీసీ రోడ్డు నిర్మించాలని పలుమార్లు మేము అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.వెంటనే సిసి రోడ్ నిర్మించాలని ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించి మౌలిక సదుపాయాలు కల్పించాలని అదేవిధంగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా గాని విద్యాశాఖ మంత్రి నేటికీ నియమించిన పరిస్థితి లేదు తక్షణమే విద్యాశాఖ మంత్రి నియమించాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం.చేయని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఉచ్చరించారు.

## రామకృష్ణాపూర్ బిజెపి నూతనంగా ఎన్నికైన పట్టణ అధ్యక్షునికి ఘనంగా శాలువాతో సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్

శుక్రవారం బీజేపీ కార్యాలయం లో పట్టణ అధ్యక్షులు టాకూర్ ధన్ సింగ్. కు బిజెపి సీనియర్ నాయకులు ఘనంగా సన్మానించినారు అనంతరం కేంద్ర పార్టీ ఇచ్చిన సంవిదాన్ సే గౌరవ్ అభియాన్ రిపబ్లిక్ డే కార్యక్రమ నిర్వహణ తదితర విషయాలు పట్టణ అధ్యక్షుని హోదాలో మొదటిసారిగా ఠాకూర్ ధన్ సింగ్ సమావేశం నిర్వహించి పలు విషయాలపై చర్చించినారుఈ కార్యక్రమంలో బీజేపీ పెద్దపెల్లి జిల్లా కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరుముళ్ల పోశం, బంగారి వేణుగోపాల్,కుమ్మరి మల్లయ్య, సంత్ రామ్, కుమ్మరి రామ్ కిషోర్, వరుమని లక్ష్మణ్, ఉర్సు నర్సయ్య,కనుకుంట్ల శ్రీనివాస్, రాంటెంకి ఉషాన్న తదితరురులు పాల్గొన్నారు.



## కోనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి , 24 జనవరి ,2025 ( ప్రజా గొంతుక న్యూస్ )



వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల హెచ్ఎం రవీందర్ మాట్లాడుతూ: పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాలను నిర్వహించడం వల్ల విద్యార్థులకు ఉపాధ్యాయ వృత్తిపై అవగాహన ఉంటుందని, విద్యార్థుల్లో లక్ష్యాలను నిర్ణయించుకునేందుకు తోడ్పడుతుందని, విద్యార్థులు ఇంతే ఉత్సాహంతో భవిష్యత్తులో ఉన్నంత స్థాయికి ఎదగాలని, రానున్న పదవ తరగతి పరీక్షల్లో 10 జిపిఏ సాధించేలా విద్యార్థులు పరీక్షలు రాయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రవీందర్, ఉపాధ్యాయులు జయప్రకాష్, రమేష్, అశోక్, శ్రీనివాస్, జావిద్ అలీ, నాగమణి, శ్రీదేవి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు శ్రీరాములు అందెల

బహు పరాక్రమవంతుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ - కొండా విశ్వేశ్వర్ రెడ్డి

తెలంగాణ వీరత్వానికి, పరక్రమానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక - శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక,ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్







మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ డబిల్ గూడ గ్రామంలోని గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్‌లి తో కలిసి పాల్గొని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ఆనాటి మొగల్ పాలకుల దౌర్జన్యాలకు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తిరుగుబాటు చేసి గోల్కొండ కోటను పాలించిన పరాక్రమవంతుడని గుర్తు చేశారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ తెలంగాణ వీరత్వానికి పరాక్రమానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక అని సబ్బండ వర్గాలకు ఆత్మగౌరవ స్ఫూర్తిగా నిలిచిన గొప్ప వీరుడు అని కొనియాడారు. కీర్తి ప్రతిష్టలు గూర్చి నేటి తరం సమాజానికి తెలియపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఆనాటి వీరుల పోరాట స్ఫూర్తితో సమసమాజ స్థాపనకు అందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా నాయకులు బస్వ పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మహేశ్వరం మండల్ మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, బిజెపి మండల్ అధ్యక్షులు టీ యాదీష్, డబిల్ గూడ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ రఘుపతి గౌడ్ జిల్లా బీజేవైఎం నాయకులు రఘు గౌడ్, గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు అల్వాల చంద్రశేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు అల్వాల కుమార్ గౌడ్, యువజన సంఘం అధ్యక్షులు అల్వాల అఖిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శివకుమార్ గౌడ్, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కల్వకోల్ నుండి గట్టుపల్లి మీదుగా మాదిగల కళాబృందం రథయాత్ర

ఈనెల 28న వెయ్యి గొంతులు లక్ష డప్పుల రంగారెడ్డి జిల్లా సన్నాహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం మహేశ్వరంకి 28న మందకృష్ణ మాదిగ రాక రావుగల్ల బాబు మాదిగ ఎమ్మెస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుదేశాపగా రాంచందర్ మాదిగఎంఎస్పి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి.శ్రీకాంత్



మంద కృష్ణ మాదిగ ఆదేశాలమేరకు మహేశ్వరం మండల ఇంచార్జ్ ఒక్కని రవి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ కళాబృందం రథయాత్ర, ఈరోజు మహేశ్వరం మండలం లో కల్వకొలు, పెద్యాల, మాంసన్పల్లి, ఆకాన్పల్లి, గట్టుపల్లి,గ్రామలా మిదుగా కళాబృందం రథయాత్ర, డప్పు ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగాళ్ళ బాబు ఎంఎస్పి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రాంచందర్ మాదిగ, ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగాళ్ల ప్రశాంత్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగలు పాల్గొని మాట్లాడుతూ ..కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే చేయాలనే డిమాండ్ తో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన జరగబోతుంది. ఈ యొక్క మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా ఈనెల 28 రంగారెడ్డి జిల్లా కేంద్రంలోని మహేశ్వరం మండల్ కేంద్రంలో వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహా మహా ప్రదర్శన జరుగుతుంది ఈయొక్క ప్రదర్శనకు మహాజన నేత మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు కావున మాదిగలు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు డప్పుతో కదలి రావాలని వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహా ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగ,మాజీ ఎంపీటీసీ హన్మగాళ్ల చంద్రయ్య మాదిగ,బాచిలకూర స్వామి, రాంచందర్, యాకనుపల్లి మాజీ సర్పంచ్ యాదయ్య,కల్వకొలు మాజీ ఉపసర్పంచ్ తిరుమెలి యాదయ్య,ఎంఎస్పి మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ,కొత్త గూడెం సమయ్య మాదిగ,కొండని లక్ష్మణ్,ఎర్ర యాదగిరి,తొంట రవీందర్,నర్కుడ అర్జున్ మాదిగ, గుండెపు రాములు మాదిగ,అశపల్లి శంకరయ్య, ఏర్పుల గణేష్, కొండని మహేందర్, ఎర్పుల శంకరయ్య, శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు

# బెల్లి లలిత విగ్రహా న్ని ట్యాంకు బండు పై ప్రతిష్టించాలి

## ఉద్యమకారుల జేపీసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి.

## భువనగిరి జనవరి 24 ప్రజా గొంతుక గొంతుక





తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేసి హత్య చేయబడిన తెలంగాణ కోకిల బెల్లి లలిత విగ్రహాన్ని. హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్రఅధ్యక్షులు సుల్తాన్ యాదగిరి డిమాండ్ చేశారు ఆయన శుక్రవారం బెల్లి లలిత కుటుంబ సభ్యులను.బెల్లి.కృష్ణ ను. కలసి వారి కుటుంబ సమస్యలను ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు అనంతరం భువనగిరి జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు బెల్లి కృష్ణ కుమారుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులకు. న్యాయం చేయాలని జాయింట్ యాక్షన్ కమిటీ చేపట్టే కార్యక్రమంలో పాల్గొంటానని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రపుల్ రామ్ రెడ్డి. కోశాధికారిచంద్రన్న ప్రసాద్ . యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్.డోలక్ యాదగిరి గంగిరాజు భువనగిరి మండల అధ్యక్షుడు కొండాపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల అంటే బాధ్యతా? బరువా?”

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భారతదేశం వంటి సమాజంలో ఆడపిల్లల పాత్ర అతి ప్రాముఖ్యత కలిగి ఉన్నప్పటికీ, ఎన్నో శతాబ్దాలుగా వారు వివక్షకు గురవుతూ ఉన్నారు. అయితే, ప్రతి సంవత్సరం జాతీయ బాలికా దినోత్సవం ద్వారా ఆడపిల్లల సవాళ్లు, అవసరాలు, అవకాశాలపై అవగాహన కల్పిస్తూ, సమాజం దృష్టిని ఈ సమస్యల వైపు మళ్ళించడమే లక్ష్యంగా కొనసాగిస్తున్నారు.అటువంటి వేళ, ఒకప్పుడు ఆడపిల్ల జననం అంటే కుటుంబాల్లో శోక సందేశంలా భావించేవారు. ఆడపిల్ల పుట్టడం వల్ల భవిష్యత్తులో వివాహం కోసం అప్పులు చేస్తామని ఆందోళన చెందేవారు. ముఖ్యంగా, “ఆడపిల్ల అంటే బాధ్యతా? బరువా?” అన్న ప్రశ్నకు సమాధానంగా ఇప్పుడిప్పుడే సమాజంలో అవగాహన పెరుగుతోంది.ఈ రోజుల్లో ఆడపిల్లలు చదువులో, క్రీడల్లో, ఉద్యోగాల్లో రాణిస్తూ, సమాజంలో తమ పాత్రను ప్రాముఖ్యంగా నిలుపుతున్నారు. డాక్టర్, ఇంజనీర్లు, ప్రభుత్వ అధికారులు, వ్యాపారవేత్తలుగా ఎదుగుతున్నారు. వారు కేవలం కుటుంబానికి మాత్రమే పరిమితం కాకుండా దేశ అభివృద్ధికి సైతం విశేషంగా తోడ్పడుతున్నారు. అయితే, ఇది సాధ్యపడే విధంగా చేయడం తల్లిదండ్రుల ప్రాథమిక బాధ్యత.చదువు అనేది ఆడపిల్లకు అందించాల్సిన గొప్ప వరం. ప్రతి ఆడపిల్ల చదువుకున్నప్పుడే, ఆమె కుటుంబాన్ని, సమాజాన్ని, దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లగలదని అనుభవాలు చూపిస్తున్నాయి. విద్య ద్వారా ఆడపిల్లలు తమ స్వంత మార్గాలను నిర్మించుకుని, ఆర్థికంగా స్వతంత్రంగా ఉండగలుగుతున్నారు. చదువుతో పాటు ఉద్యోగాల్లోనూ వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. ఇది వారి జీవితాలను మాత్రమే కాదు, కుటుంబాల భవిష్యత్తునూ వెలిగిస్తుంది.ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో, ఆడపిల్లలను చిన్న వయసులోనే వివాహం చేయడమే తల్లిదండ్రుల లక్ష్యంగా ఉంటుంది.

# ఎన్ హెచ్ ఎం ఆల్ డీ.ఈ.ఓ.లకు కనీస వేతనం జీవో నెంబర్ 60 ప్రకారం 22750/- చెల్లించాలి

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్ /ప్రతినిధి ప్రసాద్:



నేషనల్ హెల్త్ మిషన్ పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఆల్ డాటా ఎంట్రీ ఆపరేటర్స్ (డీ.ఈ.ఓ) సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని 60 జి.ఓ. ప్రకారం 22750/- ఇవ్వాలి.ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి , ఎన్ హెచ్ ఎం రాష్ట్ర అధ్యక్షులు ఎం. నర్సింహా మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది.నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేయుచున్న కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఏజెన్సీ డీ.ఈ.ఓ. కనీస వేతనాలు అమలు చేయకుండా శ్రమ దోపిడీకి గురి చేయుచున్నారని ఏఐటీయూసీ అనుబంధం ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా విమర్శించారు. ఈ సందర్భంగా రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం లో సరిపడా నిధులు ఉన్నప్పటికీ అంగట్లో అన్ని ఉన్నా అల్లుని నోట్లో సేని అన్నట్లు కార్మికుల జీతాలు పెంచేందుకు మాత్రం అధికారులు చర్యలు తీసుకోవడం లేదని గత రెండు సంవత్సరాల నుంచి డీ.ఈ.ఓ.అతి తక్కువ జీతాలతో కేవలం 15000/- రూపాయలు చెల్లిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఔట్సోర్సింగ్ జీవో 60 ప్రకారం ఆల్ డీ.ఈ.ఓ లకు రూపాయలు 22750/- రావలసి ఉన్న అధికారులు పట్టించుకోక వారు శ్రమ దోపిడీకి గురవుతున్నారని వారు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఈ సమస్యలపై తగు చర్యలు తీసుకుని కార్మికులకు న్యాయం చేయనితో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు వివరించారు కనీస వేతనం , వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బాలసుబ్రమణ్యం, రాఘవేంద్ర, వెంకటేష్, ప్రవీణ్, మహేష్, అనిత, సౌమిత్రి, మురళి, రాజశేఖర్, ప్రవీణ, రామకృష్ణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు...

# లక్షల డప్పులు.వెయ్యిల గొంతులకు సామాజిక స్పృహతో అన్ని వర్గాల న్యాయం జరగాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ మానవ హక్కుల సంఘం డప్పుల వితరణ.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే లక్ష ల డప్పులు వెయ్యిల గొంతుల కార్యక్రమానికి సామాజిక స్పృహతో అన్ని వర్గాల న్యాయం జరగానే సంకల్పంతో ఈరోజు జాతీయ మానవ హక్కుల సంఘం.ఎం.ఎం.ఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత కి డప్పుల వితరణ ఇవ్వడం జరిగింది.అలాగే అన్నిరకాల బహుజనులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలి అని అలాగే గౌరవ ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగ గారు తల పెట్టిన సాంస్కృతిక కార్యక్రమం విజయవంతం కావాలి అని. అలాగే ఈ విజయంతో అన్ని రకాల వర్గాల వారు కూడా చైతన్యం పొంది వారు కూడా వారి హక్కుల కోసం కృషి చేయాలి అని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమాఖ్య ఎంఎంఎస్ కమిటీ కి డప్పులు వితరణ ఇవ్వడం జరిగింది. మహిళలు అధిక సంఖ్యలో ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల సంఘం గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి మరియు పొడుతూరి ప్రేమ్ సాయి పాల్గొన్నారు.ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేకల లత, ఎం.ఎస్.పి ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఇన్చార్జ్ అలవాల రాజా పెరియార్,జిల్లా నాయకులు కొప్పుల తిరుపతి, సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, కోట ప్రభాకర్,బోయిన ప్రశాంత్, కమ్మిల నరసింహారావు, జిల్లా కార్యదర్శి కొప్పుల నాగమణి,పట్టణ నాయకులు నిర్మలమ్మ రావుల,నీలాల కృష్ణవేణి,ఎస్కే రహిమ బోయిన విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్షయ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో టీవీ నిర్ధారణ పరీక్షలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 24:



మెదక్ జిల్లా. శివంపేట మండలం శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది, జాతీయ క్షయ నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో క్షయ నిర్ధారణ పరీక్షలు చేపట్టారు దీనిలో శివంపేట మండలానికి చెందిన 170 మందికి చాతి ఎక్సరే తీయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ సాయి సౌమ్య మేడం, డాక్టర్ పవన్ సార్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్, సూపర్వైజర్లు,టీబీ జిల్లా నోడల్ టీం సభ్యులు మహేష్ కుమార్, రాజేశ్వర్, శ్రీకాంత్, రవి మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వేలేరు మండల కేంద్రంలోని మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి ప్రసాద్:



ఈ రోజు వేలేరు గ్రామానికి చెందిన డబ్బేట బొందయ్య మరణించగా సద్దాంహుస్సేన్ విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు ఈ కార్యక్రమంలో వారివెంట స్టేషన్ ఘనపూర్ యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, సీనియర్ నాయకులు, శాలపల్లి గ్రామ అధ్యక్షులు కూరపాటి శంకర్,అక్కల శంకర్,యువనాయకులు కుర్సపెల్లి అజయ్, మోతె శివప్రసాద్, మరియు కుల సంఘ పెద్దలు తదితరులు ఈ పరామర్శలో పాల్గొన్నారు

# రైతు భరోసా పథకం కొరకు దరఖాస్తు చేసుకోగలరు...మండల వ్యవసాయ అధికారి భాస్కర్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కొరకు తేది 01.01.2025 వరకు కొత్త గా పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చిన రైతు సోదరులు పట్టాదారు పాసు పుస్తకం కాపి జీరాక్స్ ,ఆధార్ కార్డు , బ్యాంక్ సేవింగ్స్ ఖాతా, పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారం తో సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారిని సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు. మండలం లో మొత్తం 880 కొత్తగా పట్ట పాసు పుస్తకాలు జారీ అయిన జాబితా వచ్చింది అని తెలిపారు. గత సీజన్ లో రైతు భరోసా పథకం లబ్ధి పొందిన రైతు సోదరులు ఏమైనా మార్పులు చేసుకోవాలనుకుంటే వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించాలి అని అన్నారు. రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పరిటాల రవి 20వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కొలన్‌హన్మంత్‌రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిటాల రవి 20వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం ఆయన మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిటాల రవి మంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకు చేసిన సేవలు గొప్పవని కొనియాడారు.అలాగే పేద ప్రజలకు అండగా నిలిచిన ప్రజా నాయకుడు పరిటాల రవి అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ జెట్టి కుసుం కుమార్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నర్సిరెడ్డి భూపతిరెడ్డి, కూకట్ పల్లి నియోజవర్గం ఇంచార్జ్ బండి రమేష్ లతో పాటు బండి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, పులి సందీప్, మోతి శ్రీనివాస్ యాదవ్, అర్వ వెంకట్, గుమస్తా మధు, ప్రభాకర్ రెడ్డి నిర్వాహకులు నీలపాటి కరుణాకర్ రావు, సుందూరి అనంత చౌదరి, అంతయ్య, శశి, కోటేశ్వరరావు, వంశీ, రమేష్, శివాజీ, పరిటాల రవి అభిమానులు తదితరులు పాల్గొన్నారు..






# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మేయర్ 60 లక్షల నిధులతో 13వ డివిజన్లో అభివృద్ధి కార్యక్రమా లు

ప్రజా గొంతుక బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 24 జనవరి 2025

బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని 13వ డివిజన్ కార్పొరేటర్ దానగళ్ళ అమితా యాదిగిరి అధ్యక్షతన కాలనీలోని వివిధ అభివృద్ధి పనులకై 60 లక్షల తో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ అజయ్ కుమార్ డిప్యూటీ మేయర్ స్రవంతి కిషోర్ లు పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మాకున్నయి కొద్ది సమయంలో అన్ని కార్పొరేటర్ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది గతంలో ఉన్న మేయర్ల కంటే ఈ కొద్ది సమయంలో చాలా పనులు పూర్తి చేయడం జరిగింది. ఇంకా మీ సహాయ సహకారాలు ఉంటే ఇలాంటి ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నర్సింహారెడ్డి బొమ్మ కళ్యాణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దనగల యాదగిరి కిషోర్ గౌడ్ 13 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపురాములు దేవేందర్ పేస్టు కాలనీ కార్యదర్శి నాగభూషణం, కోశాధికారి మల్లెపాక శంకర్ భగవంతు ,కృష్ణ గౌతమ్ నగర్ అధ్యక్షులు సారయ్య కార్యదర్శి ముత్యాలు,కోశాధికారి రవి సలహాదారు గఫూర్ సలహాదారు వెంకటేష్ యాదగిరి మున్సిపాలిటీ వార్డ్ బాయ్ శ్రీనివాస్ కాలనీ మహిళా వాసులు తదితరులు పాల్గొనడం జరిగింది

# పెద్దపులి నాగారం గ్రామంలో జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు

ముఖ్య అతిథిగా టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో నేడు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కంటికి రూపం.. ఇంటికి దీపం మమతకు అపురూపం నిండు గుండెకు ఆడపిల్ల మని దీపం అంటూ..... నేడు.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్ ఆధ్వర్యంలో చిన్నారులతో మొక్కలు నాటించడం.. జరిగింది అదేవిధంగా ప్రతి ఇంట్లో ఒక మొక్క నాటవలసిందిగా కోరారు.... జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దపులి నాగారం ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ..... నేడు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలగా మొదలుకొని ఒక భర్తకి ఇల్లాలుగా అలాగే మరో బిడ్డకు జన్మనిచ్చే ఏకైక దైవం ఏదైనా ఉంది అంటే అది ఆడజన్మే అని అందరూ ఆడవారిని గౌరవించాలి అని తెలియజేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో....రఘు ముదిరాజ్, ఏ సంపత్, మహేశ్వరం మండలం టిఎస్ఎస్ఓ నాయకులు చిక్కిరి శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది

# వ్యవసాయయోగ్యమైనభూములన్ని టికీ రైతు భరోసా ఇస్తాం ...!

ప్రజా గొంతుక/కొండమల్లేపల్లి మండలం జనవరి 24

రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చి ఆదుకుంటాం..!!ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డులు అర్హత కల్గిన వారి జాబితా ఆమోదించుకొనుట కొరకు గ్రామ సభ నిర్వహణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారు,ఏఎస్పీ మౌనిక,అర్డిఓ రమణా రెడ్డి గారితో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుంది.గ్రామాల్లో గ్రామ సభలు ,వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు కానీ ,ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయనున్నారు. ఎవరికైనా అర్హత ఉండి రానివార



# ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతుల సభను విజయవంతం చేయాలి

35వ డివిజన్ సంగి.నాగేందర్ మాదిగ

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



మాన్యశ్రీ మంద.కృష్ణ మాదిగ పిలుపు మేర ఫిబ్రవరి 7న జరుగు లక్ష డప్పులు వేల గొంతుల సభను విజయవంతం చేయాలని సంగి నాగేందర్ పిలుపునిచ్చారు. ఖిలావరంగల్ మండల్ 35 డివిజన్ శివనగర్ లో ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట.రాజు మాదిగ ఆధ్వర్యంలో ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ,కుల పెద్దలు పాల్గొనడం జరిగింది.నవీన్ మాదిగ,రవి మాదిగ,ప్రవీణ్ మాదిగ,నరేష్ మాదిగ,యాకుబ్ మాదిగ,చింటూ మాదిగ,కార్తీక్ మాదిగ,యాదగిరి మాదిగ,నెల్సన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో మహా జాబ్ మేళా ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం మండలంలోని మన్సాన్ పల్లి చౌరస్తా బాలుర క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన "మహా జాబ్ మేళా" కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని గవర్నమెంట్ సెక్టరా ప్రయివేటు సెక్టరా అనికాకుండా చదువుకున్న ప్రతిఒక్క యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని కేసీఆర్ ఆలోచన,లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చిన ఘనత ఎవ్వరు అవునన్న కాదన్న రాజకీయంగా విభేదించిన అది కేసీఆర్ కేటీఆర్ లదే అని అన్నారు.అలాగే గుజరాత్ కు పోతున్న ఫాక్స్ కాన్ కంపెనీని పట్టుబట్టి మన రాష్ట్రంలో ఏర్పాటు చేశారని,చందనవెల్లిలో,షాబాద్ లో కొండకల్లులో,హైదరాబాద్ చుట్టూ నలుమూలలా కంపెనీలు ఏర్పాటు చేశారని యువతకు కుటుంబాలకు తోడ్పాటును అందించేందుకే 25 కంపెనీలలో దాదాపు 3 వేల ఉద్యోగులతో మహా జాబ్ మేల ఏర్పాటు చేశామని కచ్చితంగా యువత ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు సెలక్ట్ అయిన నియామక పత్రాలను కూడా అందజేశారుకార్యక్రమంలో నిరుద్యోగ యువతీ యువకులు,పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు,ప్రింట్ మీడియా ఎలక్ట్రిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# వన దేవతలను దర్శించుకున్న మహబూబాబాద్ ఎంపీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మేడారం సమ్మక్క, సారలమ్మలను తెలంగాణ రాష్ట్ర మంత్రులు శ్రీమతి సీతక్క,కొండా సురేఖ తో కలిసి దర్శించుకున్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్.అనంతరం ఐటీడీఏ క్యాంప్ కార్యాలయము లో జాతర రివ్యూ మీటింగ్ లో పాల్గొని,చిన్న జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తం కావాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,జిల్లా కలెక్టర్,ఎస్పీ,ఐటీడీఏ పీవో,డి.ఎఫ్.ఓ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సొల్తి కిరణ్ గౌడ్ కి నామినేటెడ్ పదవి కల్పించి,న్యాయం చేయాలి

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్న కాకతీయ యూనివర్సిటీ సిబ్బంది
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):





పార్టీ కోసం,పదవి ఉన్నా లేకున్నా,పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా,పార్టీని నమ్ముకుని,పనిచేసిన,చేస్తున్న,కార్యకర్తలకు ఎప్పుడూ న్యాయం జరుగుతుందని వెబుతున్న నాయకుల మాటలకు,నిజంగా విలువ ఉన్నట్లయితే నికార్సైన కార్యకర్తగా,ఏ పదవిని ఆశించకుండా,పార్టీ అభివృద్ధి కోసం పనిచేసుకుంట వచ్చిన,సొల్లి కిరణ్ గౌడ్ కు నామినేటెడ్ పదవి ఇచ్చి న్యాయం చేయాలని కాకతీయ యూనివర్సిటీ సిబ్బంది,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.కాకతీయ యూనివర్సిటీ ఉద్యమనేతగా,బీసీ నాయకుడు,సొల్లి కిరణ్ గౌడ్,కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్,తెలంగాణ ఇల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులుగా,ఆల్ ఇండియా ఓబీసీ విద్యార్థి అసోసియేషన్ జాతీయ కార్యదర్శిగా,ఎన్ ఎస్ యు ఐ పనిచేసి,కాంగ్రెస్ పార్టీలో 22 ఏండ్లుగా,కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తూ,పార్టీ అధివృద్ధికి కృషి చేసిన కిరణ్ గౌడ్ కు నామినేటెడ్ పదవి ఇవ్వాలని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఎన్నో కష్టాలు,నష్టాలు,అనుభవించి ఉద్యమాలు చేసి,యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల విషయంలో,విద్యార్థుల విషయంలో,ల్యాండ్ పూలింగ్ విషయంలో,వరంగల్ జిల్లా రైతుల పక్షాన జిల్లా కన్వీనర్ భాధ్యతలు వేపట్టి రైతుల పక్షాన ఉద్యమాలు చేసి,రైతు వ్యతిరేక జీఓ లను విరమించుకొనేంత వరకు గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసి సమస్యల పరిష్కారంలో వారికి మద్దతుగా వుంటూ,గత నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూ,ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి,ముఖ్యమంత్రి దేవంత్ రెడ్డి,తెలంగాణ పీసీసీ అధ్యక్షుడుగా నియమితులు కావాలని, తిరుమల తిరుపతి శ్రీవారి కాలి నడకన ఎక్కి తన అభిమానం చాటుకున్నారని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో పరకాల నుండి టిక్కెట్ ఆశించి దరఖాస్తు చేసుకొని,అధిష్టానం నిర్ణయం మేరకు ఉపసంహరించుకునీ,పరకాల అభ్యర్థి తో,యూనివర్సిటీ విద్యార్థులతో కలిసి రాష్ట్రం లోని అన్ని వర్గాల ప్రజలను ఏకల చేయడంలో కీలక పాత్ర పోషించడమే.కాకుండా,రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి,అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక,హెూటల్ ఎల్లా ముందు రేవంత్ రెడ్డికి మద్దతుగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు.కిరణ్ గౌడ్ కాకతీయ యూనివర్సిటీ కేంద్రంగా గత విజరిన్ పార్టీకి వ్యతిరేకంగా.. ఓటమి కోసం ప్రయత్నించిన కిరణ్ గౌడ్ రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.ఇన్ని రోజులుగా ఎదురు చూస్తున్న నిభార్చయిన కాంగ్రెస్ నాయకులు సొల్తి,కిరణ్ గౌడ్ కు నామినేటెడ్ పదవి ఇచ్చి న్యాయం చేయాలని,కాకతీయ యూనివర్సిటీ పక్షాన విద్యార్థులు,నిరుద్యోగులు,వివిధ ప్రజా సంఘాలు అన్ని వర్గాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# శంషాబాద్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివిజయవంతంగా ముగిసిన విదేశీ పర్యటనస్వాగతం పలికిన ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించి శుక్రవారం ఉదయం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. దావోస్ వంటి అంతర్జాతీయ వేదికలపై తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పెట్టుబడుల సమీకరణలో నిమగ్నమైన సీఎం రేవంత్ రెడ్డి, భారీ స్థాయిలో నిధులను సమకూర్చడంలో విజయవంతమయ్యారు. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి అనేక కీలక పెట్టుబడులు తీసుకురావడంతోపాటు తెలంగాణ అభివృద్ధికి వినూత్నమైన అవకాశాలను సృష్టించారు.ఈ సందర్భంగా, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తన అనుచరులతో కలిసి ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ, "రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చేసిన కృషి అభినందనీయమని, ఈ పర్యటన తెలంగాణకు గొప్ప మైలురాయిగా నిలుస్తుందని" తెలిపారు.రాష్ట్ర ప్రజల తరఫున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన కృషి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్, రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, ముఖ్యమంత్రి అనుచరులు, పలువురు ప్రాధాన్య నాయకులు, ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన జయప్రదం చేయండి కేఎల్‌ఆర్

అన్నదాతలకు అండగా..యోగ్యమైన భూములకు రైతుభరోసా: లక్ష్మారెడ్డి తుక్కుగూడ కార్యాలయంలో అన్నదాతలతో భేటీ. అనర్హులను ఏరివేస్తాం- అర్హుల కోసమే గ్రామసభలు. ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



యోగ్యమైన భూములకు రైతు భరోసా వచ్చేలా చూడాలని రెవెన్యూ అధికారులను కోరారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. 800 ఎకరాల రావిర్యాల గ్రామ రైతులు... కిచ్చెన్నగారిని కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. వెంటనే స్పందించిన మహేశ్వరం నియోజకవర్గంలో ఏ ఒక్కరైతు నష్టపోకుండా చూడాలని కందుకూరు ఆర్డీవోను కోరారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు పేరుతో అసైన్డ్ భూములకు సైతం భరోసా తీసుకున్నారని మండిపడ్డారు. చెరువు కింద సాగు చేసుకుంటున్న పట్టా భూముల రైతులకు సైతం అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో పారదర్శకంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా అర్హులందరికీ అందేలా చూస్తామని కిచ్చెన్న భరోసా ఇచ్చారు.గత బీఆర్ఎస్ పాలనలో అనర్హులను లబ్ధిదారులుగా గుర్తిస్తే.. కాంగ్రెస్ ప్రజాపాలనలో ఏరిపారేస్తున్నామని... అందుకే గ్రామ సభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేసినట్లు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. దరఖాస్తుల్లో తప్పులు దొర్లినా... మళ్లీ సరి చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. సంక్షేమ పథకాలను పేదలందరికీ నిరంతరం అందించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తుందని కేఎల్ఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు సహా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ గా మెదక్ ను తీర్చిదిద్దుతా....

– 146 లక్షల వయ్యంతో జంతు జన్మకేంద్రం, స్రీట్ వెండార్ మార్కెట్, మైనార్టీ కమ్యునిటీహాల్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ – 50 లక్షల వ్యయంతో సబ్ సెంటర్, సిసి డ్రైన్, బిసి కమ్యూనిటీ హాల్ ల నిర్మాణాలకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)





మెదక్ పట్టణంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు మరియు శంఖుస్థాపన కార్యక్రమాలను మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ప్రారంభించారు. మొదటగా 5వ వార్డు లోని దుబ్బతోటలో జంతు జన్మ కేంద్రాన్ని 84 లక్షల రూపాయల వ్యయంతో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా 21వ వార్డు పోస్టాఫీసు వెనుకాల స్ట్రీట్ వెండార్ మార్కెట్ ను 42 లక్షల రూపాయల వ్యయంతో ప్రారంభించారు. అనంతరం 14వ వార్డులోని తొల్లబస్తీలో మైనార్టీ కమ్యునిటీ హాల్ ను 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన దానిని ప్రారంభించారు. అంతే కాకుండా మరో 50 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. 14వ వార్డులోని తొల్లబస్తిలో సబ్ సెంటర్ కు 20 లక్షల రూపాయల వ్యయంతో శంఖుస్థాపన చేశారు. కాగా 23వ వార్డులోని శివాలయం దేవాలయం ప్రక్కన సిసి డ్రైన్ మరియు బిసి కమ్యునిటీ హాల్ కు 15 లక్షల వ్యయంతో పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం 28వ వార్డు కోలిగడ్డలోని హనుమాన్ దేవాలయం వద్ద సిసి రోడ్డు మరియు ఆర్.సి.సి. స్లాబ్ పనులకు 15 లక్షల రూపాయల వ్యయంతో శంఖుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ మెదక్ నియోజక వర్గాన్ని అభివృద్ధిలో ముందు వరసులో ఉంచుతానని ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా రాబోయే రోజుల్లో మరింతగా మెదక్ ను అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, కౌన్సిలర్ లు దాయర లింగం, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, ఆవారి శేఖర్, లక్ష్మినారాయణ గౌడ్, రాగి అశోక్, వసంత్ రాజ్, ప్రవీణ్ గౌడ్, మహ్మద్ సమీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, ముజాంబిల్, మందుగుల గంగాధర్, ఉమర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హఫీజ్ మోల్సాబ్, దాయర రవి, అమర్, శివరామక్రిష్ణ, సూఫి, పురం వెంకట నారాయణ, భూపతి, తాహేర్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. టియుడబ్ల్యుజెయు క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా. రోహిత్... మెదక్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శుక్రవారం టియుడబ్ల్యుజెయు నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

# సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎటువంటి అపోహలు పడొద్దు ఇది నిరంతర ప్రక్రియ

41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):




సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎటువంటి అపోహలు పడొద్దని అర్హులైన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు ఇది నిరంతర ప్రక్రియ అని 41వ డివిజన్ నాగమయ్య టెంపుల్ దగ్గర జరిగిన వార్డ్ సభలో వరంగల్ తూర్పు 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,కొత్త రేషన్ కార్డ్ ల పంపిణి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్దిదారులను గుర్తించేందుకు ఈ వార్డ్ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజాపాలన దరఖాస్తులు గతంలో మీ సేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు,కుల గణన ప్రభుత్వం దగ్గర ఉన్న పేద కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్దిదారుల ఎంపిక జరిగిందని అన్నారు.ఇంతేకాకుండా ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే వీటిని కూడా స్వీకరించి పరిశీలించడం జరుగుతుంది.అట్టి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి లబ్ది చేకూరుస్తాం.సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎటువంటి అపోహలు పడొద్దని అన్నారు. అర్హులైన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు ఇది నిరంతర ప్రక్రియ అని అధికారులు సమన్వయంతో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంద సన్నీ, ఎండి.యూసుఫ్(తబ్బు),గోగుల సాంబయ్య,స్వప్న,శృతి మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు మంద గిరి,కలకొట్ల రమేష్,మంద మోహన్,మంద మల్లికార్జున్,ఈదుల రమేష్,గ్యాదే నవీన్,కలకోట్ల యాకూబ్,రేణికుంట్ల నరేష్,రాసమల్ల బాబురావు,మంద అనిల్,ఈదుల బిక్షపతి,పోలేపాక యాదగిరి,వేల్పుగొండ రవికుమార్,వేల్పుగొండ కుమారస్వామి,కలకోట్ల సుందర్,నేరెళ్ల తామస్,గడ్డం సుమన్,మాదాసి రాములు,బొల్లెపల్లి చక్రపాణి,వేల్పుగొండ ప్రదీప్ కుమార్,వేల్పుగొండ ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ భూమి నిర్వాసితులు ధర్నా విజయవంతం చేయాలి

/రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



త్రిబుల్ ఆర్ బాధిత రైతుల కుటుంబాల జీవితాలను రక్షించడానికి చేస్తున్న పోరాటంలో భాగమే ఈ ధర్నా ప్రతి బాధిత రైతు తన కుటుంబ సభ్యులతో పాటు రావాలని రైతులు రైతు శ్రేయోభిలాషులు రైతు సంఘం నాయకులు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు మాజీ ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ధర్నాను జయప్రదం చేయాలని మనవి 25 తారీఖున యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుంది నిర్వహించడం జరుగుతుంది ఉత్తర భాగమున ఆశాస్త్రీయంగా చేయబడిన త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ను 28 కిలోమీటర్ల నుంచి 40 కిలోమీటర్ల వరకు మార్చాలని లేదా తాము కోల్పోయిన భూమికి బదులు భూమి ఇవ్వాలని లేనియెడల మున్సిపల్ పరిధిలో ఎకరాకు 10 కోట్ల రూపాయలు ఇవ్వాలని గ్రామీణ ప్రాంతంలో ఎకరాకు మూడు కోట్ల రూపాయలు ఇవ్వాలని గత నాలుగు సంవత్సరాల నుండి గతంలో ఉన్న ప్రభుత్వం ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం దగ్గరికి అ చౌటుప్పల్ వలిగొండ బోనగిరి గజ్వేల్ సంగారెడ్డి మండలాల భూమి ప్లాట్ల నిర్వాసితుల రైతులందరూనేకమార్లు రైతులు రైతు సంఘం నాయకులు ప్రజాప్రతినిధులు బాధిత కుటుంబాలు కలవడం జరిగినది అయినా త్రిబుల్ ఆర్ బాధితులను పట్టించుకోవడం లేదు కావున ఈ యొక్క ధర్నాకు భూమి ప్లాట్ల నిర్వాసితుల రైతులందరూ రైతు శ్రేయాభిలాషులుతో పాటు తమ కుటుంబాలతో పాటు రైతంగం వేలాది మంది పాల్గొని ఈ యొక్క త్రిబుల్ ఆర్ బాధిత రైతుల ధర్నాను జయప్రదం చేయగలరని కోరుచున్నాము.



# .సూర్యాపేట జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం మహిళ అధ్యక్షురాలుగా పుసోజు పద్మ

నియామక పత్రం అందజేసిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చిలుకూరి పద్మ రామాచారి
ప్రజా గొంతుక న్యూస్,(జనవరి24) సూర్యాపేట:

హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ డాక్టర్ వేములవాడ మదన్ మోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లేటి కృష్ణమాచారి ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం మహిళా అధ్యక్షురాలుగా మోతే మండల కేంద్రానికి చెందిన పుసోజు పద్మను నియమిస్తూ నియామక పత్రాన్ని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చిలుకూరి లక్ష్మీ రామాచారి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పుసోజు పద్మ మాట్లాడుతూ నియామకానికి సహకరించిన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ పోతుగంటి వీరాచారి, ప్రధాన కార్యదర్శి అద్దోజు శ్రీనివాస చారి, అనంతారపు బ్రహ్మం, కాశీ నాగార్జున చారి కు కృతజ్ఞతలు తెలియజేస్తూ అన్ని మండల మహిళా కమిటీలను నియమిస్తానని దాయి భేదం లేకుండా పనిచేస్తానని ఆమె తెలియజేశారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి



గణేష్ ఎంటర్ ప్రైజెస్ ను ప్రారంభించిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ డీజీఎం అరవింద్ కర్ల, సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండి మీలా మహదేవ్
ప్రజా గొంతుక న్యూస్,(జనవరి24) సూర్యాపేట :

నాణ్యమైన వస్తు సేవలను అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని పంజాబ్ నేషనల్ బ్యాంక్ డీజీఎం అరవింద్ కర్ల, సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండి మీలా మహదేవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని భూమిరెడ్డి హాస్పటల్ ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ ఎంటర్ ప్రైజెస్ ను వారు ప్రారంభించి మాట్లాడారు.పెద్ద పెద్ద నగరాలకు ధీటుగా సూర్యాపేటలో వర్తక వ్యాపారాలు విస్తరిస్తున్నాయని అన్నారు. వినియోగదారుల నమ్మకాన్ని పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని అన్నారు.నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ ఎంటర్ ప్రైజెస్ లో లభించే వస్తు సేవలను వినియోగించుకోవాలని అన్నారు.అనంతరం గణేష్ ఎంటర్ ప్రైజెస్ ప్రొప్రైటర్ ఎల్వీ ప్రసాద్ మాట్లాడుతూ తమ ఎంటర్ ప్రైజెస్ నందు అన్ని కంపెనీల ఎలక్ట్రికల్స్, పెయింట్స్, సానిటరీ వస్తువులు లభిస్తాయని తెలిపారు.తమ షాప్ నందు తక్కువ ధరలలో గ్యారంటీతో కూడిన నాణ్యమైన వస్తువులను కొనుగోలు చేసి తాము అందించే సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఇంటికి కావలసిన అన్ని రకాల వస్తువులు లభిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, నాయకులు గండూరి కృపాకర్, చల్లా లక్ష్మీకాంత్, కక్కిరేణి చంద్రశేఖర్, ఇమ్మిడి శ్రీనివాస్, చల్లా లక్ష్మీప్రసాద్, చేదేళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు 3 గంటలపాటు విద్యుత్ సరఫరా బంద్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి.శ్రీకాంత్

తెలియ జేయునది ఏమనగా రేపు అనగా 25 వ తేది శనివారం ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1వరకు విద్యుత్ వినియోగ దారుల సదస్సు (ప్రత్యేక కోర్టు )పరిష్కార వేదిక కందుకూరు డివిజన్ (33కేవీ విద్యుత్ ఉపకేంద్రం కందుకూరు )ఆవరణలో ఉంటుంది.కందుకూరు, మహేశ్వరం, బాలాపూర్, పహాడిషరీఫ్, అమనగల్, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల కు సంబంధించిన వినియోగ దారులు విద్యుత్ సరఫరా లో తరుచు వచ్చు అంతరాయములు, విద్యుత్ హెచ్చు తగ్గు సమస్యలు, విద్యుత్ మీటర్ సమస్యలు, కొత్త సర్వీస్లు ఇచ్చుటకు నిరాకరణ లేదా జాప్యం, పేరు బదిలీ మరియు క్యాటగిరి మార్పు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, ట్రాన్స్ఫర్మార్ల మార్పిడి, బకాయిల చెల్లింపు, విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఏ ఇతర సమస్యలు అయిన విద్యుత్ చట్టం విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ ఆదేశాలకు లోబడి తగు విచారణ జరిపిన పిమ్మట పరిష్కరించ బడును.కావున ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోగలరని మనవి. గోపాల కృష్ణ డిఈ కందుకూరు



# తడ్కల్ లో ప్రజా పాలన గ్రామసభ

ప్రజా గొంతుక న్యూస్ కంగ్టి, జనవరి 23



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని మండల ప్రత్యేక అధికారి ఏడిఏ నూతన్ కుమార్ అన్నారు. శుక్రవారం కంగ్టి మండల తడ్కల్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డులు నిరంతరం ప్రక్రియ అని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని ప్రజలు ఎలాంటి అపోహాలకు లోనుకావద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి విజయభాస్కర్, కార్యదర్శి శ్రీనివాసరావు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు

# జాతీయ క్షయ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో టిబి నిర్ధారణ పరీక్షలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 24:



మెదక్ జిల్లా. శివంపేట మండలం శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది, జాతీయ క్షయ నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో క్షయ నిర్ధారణ పరీక్షలు చేపట్టారు దీనిలో శివంపేట మండలానికి చెందిన 170 మందికి చాతి ఎక్సరే తీయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ సాయి సౌమ్య మేడం, డాక్టర్ పవన్ సార్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్, సూపర్వైజర్లు,టీబీ జిల్లా నోడల్ టీం సభ్యులు మహేష్ కుమార్, రాజేశ్వర్, శ్రీకాంత్, రవి మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# హాలియా పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశం

పలు అంశాలకు ఆమోదం (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జున సాగర్ నియోజక వర్గం :జనవరి:24



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం 24-01-2025, రోజునహాలియా పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశం నేడు పురపాలక సంఘ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి యడవల్లి అనుపమనరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గా రెడ్డి, వైస్ చైర్ పర్సన్ శ్రీమతి పిల్లి చంద్రకళ ఆంజనేయులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్, మున్సిపల్ ఏ.ఈ.కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అలాగే, ఎన్ఎస్పి కాలువ వెంట దాతల సహకారంతో నిర్మించిన శివాలయం కొంతమంది ప్రయివేటు వ్యక్తుల ఆధీనంలో ఉండి, వారు స్వయంగా పూజలు నిర్వహిస్తూ ఆలయ ఆదాయాన్ని స్వీకరిస్తున్న నేపథ్యంలో, ఆలయాన్ని ఎండోమెంట్ శాఖ అధీనంలోకి తీసుకోవాలని కౌన్సిల్ చైర్ పర్సన్ శ్రీమతి యడవల్లి అనుపమనరేందర్ రెడ్డి మరియు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు.

# బాలాజీ రామకృష్ణ దేవాలయంలో షెడ్డు నిర్మాణానికి భూమి పూజ

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్ర లో శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం ఆవరణలో భూమి పూజ ఉదయం11 గంటలకు నిర్వహించడం జరిగింది. తధానంతరం అధ్యక్షుడు నాగిళ్ళ రామచంద్ర%శీ% మాట్లాడుతూ పాత షెడ్డు తొలగించి నూతన షెడ్డు నిర్మాణం చేయడం జరుగుతుంది. ఈ షెడ్డు నిర్మాణానికి సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఉదరి శ్యామ్, చింతల ప్రభాకర్ రెడ్డి, ఉప్మాగుల శ్రీను కోశాధికారి కానుగు శేఖర్ ముదిరాజ్, సహాయ కార్యదర్శి తూర్పునూరి మల్లేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి ఆరుట్ల లింగస్వామి, కార్యవర్గ సభ్యులు ఉదరి యాదయ్య, నకిరే కంటి శ్రీశైలం, చెవగోని మహేష్, చామకూర రాజయ్య, గౌరవ సలహాదారులు నాంపల్లి శ్రీనివాస్, ధర్మకర్తల మండలి బడుగు మాణిక్యం,ఆలయ పూజారి సంతోష్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు..



# అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకే వార్డు సభలు

45వ వార్డు సభలో మున్సిపల్ ఈఈ కిరణ్
ప్రజా గొంతుక న్యూస్,(జనవరి24) సూర్యాపేట:

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకే ప్రభుత్వం వార్డు సభలను ఏర్పాటు చేసిందని మున్సిపల్ ఈ ఈ కిరణ్ అన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసే క్రమంలో 45వ వార్డులో ఏర్పాటుచేసిన వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మ భరోసా, ఇందిరమ్మ భరోసా పథకాలను అమలు చేసేందుకే ఈ వార్డు సభలను నిర్వహిస్తుందని అన్నారు. ప్రస్తుతం అధికారులు గతంలో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను చదివి వినిపిస్తున్నారని అందులో పేర్లు రానివారు మరల పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకుంటే అధికారులు సర్వే నిర్వహించి నిష్పక్షపాతంగా అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించేందుకు కృషి చేస్తారని తెలిపారు. అనర్హులకు పథకాలు అందిస్తే తాను ఊరుకోనని ఎవరు ఎలాంటి ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి ఉపేంద్ర చారి, వార్డు నాయకులు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ు-తిరుమల కొండ అన్నపూర్ణ (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ : నాగార్జునసాగర్ నియోజకవర్గం :జనవరి:24





నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీలోని ఎనిమిదవ వార్డులో ప్రజా పాలనలో భాగంగా నిర్వహించిన వార్డు సభలో నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ పాల్గొన్నారు ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు, అర్హులందరూ రేషన్ కార్డుకు మరియు ఇందిరమ్మ నివాస గృహాలకు దరఖాస్తు చేసుకోవాలని, జాబితాలో పేరు లేని వారెవరు అధైర్య పడద్దని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఆమె ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మరియు నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ, నందికొండ మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, వార్డు ఆఫీసర్ జయరాజ్, ఉమా శంకర్ ,మరియు మున్సిపల్ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి .

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ప్రజా గొంతుక న్యూస్/ 24 , జనవరి 2025



లింగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డబోయిన రాజు - రమ దంపతుల కూతురు అమల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుక కార్యక్రమంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారు పాల్గొని చిన్నారి అమలను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్,పీసీసీ మెంబెర్ పెండెం రామానంద్,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి,నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్,వరంగల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ,చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,మాజీ ఎంపీటీసీ అజ్మీరా నంద్యా నాయక్,తప్పేట సూరయ్య, స్వామి,వెనుకతల ఇంద్రయ్య,గొట్టే శివ,తలబోయిన రాజు,తాళ్లపెల్లి స్వామి,గొట్టే ఐలయ్య,కడిదెల రాజుకుమార్,తప్పేట అఖిల్,మైదం రాము,లింగాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

**శేఖర్ రెడ్డి చౌటుప్పల్ ఆర్డీవో ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్**





అర్హులైన వారికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వ పథకాలు అందజేస్తామని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి తెలియజేశారు.చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో ప్రజా పాలన సభ నిర్వహించారు.గ్రామ సభకు ప్రజలు భారీగా తరలి వచ్చారు.అర్హులైన నిరుపేదలకే అందేటట్టు చూడాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. మాకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రావేమోనని గ్రామంలోని ప్రజలు ఆందోళన చెందారు. అలాగే రైతులందరికీ రైతు బంధు ఇవ్వాలని, కౌలు రైతులకు ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సంవత్సరానికి 12,000 ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పినటువంటి ఆరు గ్యారంటీలు సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని అన్నారు.గుట్టలకు పుట్టలకు కాకుండా వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని, ఎవరైతే వ్యవసాయం చేస్తున్నారో వారికే ప్రభుత్వ వ్యవసాయ సబ్సిడీలు అందచేయాలని పలువురు రైతులు కోరారు.గ్రామ సభలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ నిజమైన నిరుపేదకు న్యాయం జరగాలని వారిని గుర్తించి ప్రభుత్వ పథకాలు అందజేయాలని ప్రభుత్వ అధికారులను కోరారు.అధికారులు మాట్లాడుతూ ఈ జాబితా ఫైనల్ జాబితా కాదని ఇంకా దరఖాస్తు చేసుకొని వారు ఎవరైనా గ్రామ సభలో ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకొని వారు గ్రామసభలో దరఖాస్తు చేసుకున్నారు.గ్రామ సభకు గ్రామ ప్రజలు భారీగా తరలివచ్చారు.వారిని ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ అర్హులైన వారికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వై నితీష్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ విశాల్, ఆర్ఐ పి రాంరెడ్డి పంచాయతీ సెక్రెటరీ పి సతీష్ కుమార్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆదిమహా విష్ణు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి మాజీ సర్పంచులు వరకాల మహేందర్ గౌడ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి సురుగు శ్రీనివాస్, బొమ్మ మైసయ్య,సురుకంటి శ్రీనివాస్ రెడ్డి,కొయిగూర బాబు, తొర్పునూరి బాల్ రాజ్, పన్నాల రాజు,జక్క యాదిరెడ్డి,బొమ్మ లింగస్వామి,వడ్డేపల్లి నర్సింహా, పున్న యాదగిరి, జనిగల నర్సింహా,ఊదరి రమేష్ పినింటి లక్ష్మా రెడ్డి,బొమ్మ సాలయ్య,ఏసూరి నర్సింహా అంగన్వాడి టీచర్లు కొయిగూర జంగమ్మ, విజయలక్ష్మి ఎఎన్ఎం ఆర్ శైలజ ఉపాధిహామీ ఫిల్డ్ అసిస్టెంట్ కుంటి పారిజాత అశావర్కర్లు వడ్డేపల్లి యశోద, డాకోజి శోభ, వివికె లు ఏసూరి విజయ, కొయిగూర లావణ్య,కారోబార్ చింతకింది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదరణ గల నాయకుడు మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు లేని లోటు తీర్చలేనిది. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..

**ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్**





బడుగు, బలహీన వర్గాల ప్రతినిధిగా గుర్తింపు పొందిన రాజమల్లు ని చిరాస్మరణీయులుగా ప్రజల్లో నిలిపేందుకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు తన సొంత ఖర్చులతో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రధాన కూడలి వద్ద స్వర్గీయ బిరుదు రాజమల్లు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు స్వర్గీయ బిరుదు రాజమల్లు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు చౌరస్తాలో బిరుదు రాజమల్లు విగ్రహాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో నాయకులతో, ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్ రావు తో కలిసి ఆవిష్కరించిన అనంతరం పూలమాల వేసి నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.అంతకుముందు సుల్తానాబాద్ పట్టణంలోని మార్కండేయ కాలనీ సమీపంలో రాజమల్లు స్మృతి వనం వద్ద ఆయన కుటుంబ సభ్యులతో నియోజకవర్గ నేతలు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే విజయరమణా రావుఅనంతరం స్థానిక సాయిరాం గార్డెన్ లో ఏర్పాటు చేసిన సంతాప వర్ధంతి సభలో నాయకులతో మరియు ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు చందుపట్ల రాంరెడ్డి, కోరుకంటి చందర్ లతో, కాంగ్రెస్ నాయకులతో బిరుదు కుటుంబ సభ్యులతో కలిసి బిరుదు రాజమల్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే విజయరమణా రావు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...నాలుగు సార్లు ఎమ్మెల్యే గా పనిచేస్తే ఎంత ఆదరణ ఉంటుందో ఒక్కసారి మాత్రమే ఎమ్మెల్యేగా ఉన్న రాజమల్లుకు అంత ప్రజాదరణ ఉండటం ఆయన వ్యక్తిత్వానికి అద్దం పడుతుందన్నారు. రాజమల్లు రాజకీయంగా ఎన్నో ఒడిదొడుగులకు గురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో నిలబడి కడదాకా ప్రజల్లో ప్రజల మనిషిగా రాణించాడని ఎమ్మెల్యే గుర్తు చేశారు. తన గెలుపులోను రాజమల్లు కీలక పాత్ర పోషించారని, కానీ కొద్దిరోజులకే ఆయన అకాల మరణం పొందడం తనను ఎంతో బాధించిందన్నారు. ఆయన మన మధ్య లేకున్నా ఆయన ఆలోచనలను అనుసరిస్తామన్నారు. ఆయన కుటుంబానికి రాజకీయంగా తాను, తమ పార్టీ అండగా ఉంటుందన్నారు. చివరిగా నా అన్న బిరుదు రాజమల్లు మరణం మాకు తీరని లోటు అని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు.తన తండ్రి విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఆవిష్కరించి, తమ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే విజయరమణ రావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రాజమల్లు, కుమారులు, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిరుదు సుశీల,మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీల చైర్మన్ లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కార్యక్రమ ఆహ్వాన కమిటీ సభ్యులు గోపగాని సారయ్య గౌడ్, సాయిరి మహేందర్, ముస్త్యాల రవీందర్, కోఆర్డినేటర్ కందుకూరి ప్రకాష్ రావు, సయ్యద్ మస్రత్, ఉప్పు రాజు, నూగిళ్ళ మల్లయ్య, ఆకుల నర్సయ్య,దానాయక్ దామోదర్ రావు,చిలుక సతీష్, వేగోళం అబ్బాయ్య గౌడ్ సమా రాజేశ్వర్ రెడ్డి, గజనవేణి సదయ్య, , బొజ్జ శ్రీనివాస్, కదర్ల శ్రీనివాస్, కౌన్సిలర్లు రాజమల్లు పూర్వ స్నేహితులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రానికి భారీ పెట్టుబడులకు ఓకే చెప్పిన ప్రపంచ అగ్ర సంస్థలు

సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన కాక రమేష్

ప్రజా గొంతుక జనవరి 24 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



దమ్మపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్ హర్షం వ్యక్తం చేస్తూ దావోస్ ఎకనమిక్ ఫోరం వేదికపై తెలంగాణ రాష్ట్రానికి భారీ పెట్టుబడులు. 1,78,950 కోట్ల,20 కంపెనీలతో సీఎం రేవంత్ కీలక ఒప్పందాలు,49,500 ఉద్యోగాలకు శ్రీకారం చుట్టిన రేవంత్ సర్కార్.సీఎం రేవంత్ రెడ్డి ఫారిన్ టూర్ గ్రాండ్ సక్సెస్.తెలంగాణ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి,ఉద్యోగాల కల్పనకు విశేష కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర సీఎం ఎనమల రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన కాకా రమేష్.తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆర్థిక అభివృద్ధి సాధించడం కొరకు దావోస్ లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొని రికార్డు స్థాయిలో అధిక పెట్టుబడులు రాబట్టడానికి విశేష కృషి చేసి,తెలంగాణ యువతకు నలభై తొమ్మిది వేల ఐదు వందల ఉద్యోగాల కల్పనకు విశేషమైన కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్న దమ్మపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్.గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన తెలంగాణ రాష్ట్రాన్ని రేవంత్ సర్కారు గాడిన పెడుతూ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడానికి వెనకడుగు వేయకుండా కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి,సీఎం రేవంత్ రెడ్డి కి కేబినెట్ మంత్రి వర్గానికి,శాసన సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసిన కాక రమేష్ దమ్మపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

## జై భీమ్ జై మాస్తిన్, జై జై మాస్తిన్ తెలంగాణ మాస్తిన్ హక్కుల పోరాట సమితి.మండల కమిటీ ఎన్నిక

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జునసాగర్ నియోజక వర్గం: జనవరి :24





తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నాగిళ్ళ నరసయ్య నిర్ణయం మేరకు..నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని నిడమనూరు మండల కేంద్రంలో మండల కమిటీని ఎన్నుకోవడానికి వచ్చిన నల్గొండ జిల్లా అధ్యక్షులు సమక్షంలో దర్శనం రాజు మాస్తిన్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నల్గొండ జిల్లా అధ్యక్షులు, నాగిల్లు నాగయ్య, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు,దర్శనం రాములు, కోదాడ, పట్టణ అధ్యక్షుడు,నాగేళ్ళ వేంకటేశ్వర్లు, పొన్నల అంజి,మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలో ఉన్నటువంటి మాస్తిన్ వాళ్లందరికీ సమానమైన వాట హక్కులు సాధించుకునే విధంగా అందరూ కదలాలని ఆయన అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందుపరచినటువంటి మాస్టన్ వాటా వారికి దక్కాలని రిజర్వేషన్లు ద్వారానే సాధ్యమైతుందని హక్కులు సాధించుకునే విషయంలో ఎంతటి పోరాడానికైనా సిద్ధమవుతామని సమానంగా అందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీని పూర్తిగా ఎన్నుకున్న వారిలో. ఉపాధ్యక్షులుగా నాగేల్లి శ్రీను కోశాధికారిగా నాగెల్లి గోపి, ప్రధాన కార్యదర్శి నాగేల్లి నరసింహ, కార్యవర్గ సభ్యులుగా దర్శనం గోపి, ఎన్నుకోవడం జరిగింది. కుల సభ్యులు. దర్శనం ఎల్లయ్య నాగేల్లి బాబురావు, దర్శన వెంకటయ్య దర్శనం కృష్ణ, నాగలి వెంకన్న నాగిల్లి కోటి, నాగేల్లి కోటేష్, పెద్ద కోటేష్ పొన్నాల నాగెల్లి మధు. మండలంలోని కుల పెద్దల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.

## గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో సుస్థిర విజ్ఞాన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ పురపాలక సంఘం ,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో రేపు నిర్వహించబోవు గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు మరియు పురపాలక సంఘ పాలకవర్గ సన్మాన ఉత్సవ కార్యక్రమం శనివారం 10 గంటలకు కార్యక్రమం ఉంటుంది కావున చౌటుప్పల్ పట్టణ ప్రజలందరూ పాల్గొనాలని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోరారు .ఈ కార్యక్రమానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు, గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్రెడ్డి ,అధికారులు అణాధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ,,ప్రకృతి ప్రేమికులు వస్తున్నట్లు తెలిపారు జరగబోవు ఏర్పాట్లను పరిశీలిస్తూ ఈ సందర్భంగా గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సును ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీపీ కృష్ణారావు గాంధారి ప్రభాకర్ మండల అధ్యక్ష కార్యదర్శులు వెన్ రెడ్డి సంధ్య. ఉజ్జిని మంజుల .కోశాధికారి పోలోజు శ్రీలత .ఉపాధ్యక్షులు బొబ్బిలి సంధ్య. వనం మమత. రాజపేట శ్రీలత. ముతుకులోజు నీరజ. పోలోజు జయశ్రీ. ఝాన్సీ రాణి. స్వప్న. సింగిరెడ్డిరజిత. సువర్ణ లక్ష్మి. శారద. షామిని . కీర్తన. అండాలు. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే వేముల వీరేశం  భువనగిరి జనవరి 24 ప్రజా గొంతుక ప్రతినిధి.

యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండల కేంద్రంలో శుక్రవారం ప్రజా పాలన గ్రామసభలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు పేదవారు ప్రతి ఒక్కరూ రేషన్ కార్డుకు మరి ఇందిరమ్మ నివాస గృహాలకు దరఖాస్తు.చేసుకోవాలని జాబితాలో పేరు లేని వారెవరైనా ఉంటే అధర్యపడవద్దు అని ఇది నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని అర్హులైన అందరూ సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు





# లక్ష డప్పులు వెయ్యి గొంతులు

ప్రజా గొంతుక పెబ్బేర

పెబ్బేరు సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు ఆధారంతో గౌరవనీయులు మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7 లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని నిర్వహించాలని డిసైడ్ చేయడం జరిగింది. దాంట్లో భాగంగానే పాలమూరుకు సంబంధించినటువంటి కోడేరు మండలం, మైలారం ముద్దుబిడ్డ అయినటువంటి నా రక్తసంబంధింకుడు అదేవిధంగా గద్వాల నుంచి సోదరుడు చరణ్ కూడా అన్నతోపాటుగా ఉమ్మడి పాలమూరు జిల్లా అందరితోపాటుగా తిరుమలేష్ కూడా మానస అదేవిధంగా వారి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపి బాబు, సీనియర్ నాయకులు పెద్దింటి వెంకటేష్,, మన్యం, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, కళాకారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లక్ష ఉత్తరాలు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాట్లాడుతూధర్మ సమాజ్ పార్టీ మరియు వరంగల్ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యాధికార సాధన జేఏసిల నుండి ఉమ్మడిగా ముఖ్య మంత్రి రెవంత్ రెడ్డి కి లక్ష ఉత్తరాల కార్యక్రమం లో భాగంగా వరంగల్ జిల్లా నుండి 3000 వేల పోస్ట్ కార్డ్స్ నీ పంపించడం జరిగింది. జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ దగ్గర భారత రాజ్యాంగ గ్రంధాన్ని మరియు దాని రూపశిల్పి అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలి మరియు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో( ప్రేయర్)ప్రార్థన సమయంలో భారత రాజ్యాంగ(పీటిక)ప్రియాంబుల్ని ప్లెడ్జిగా చదివించాలని వరంగల్ జిల్లా కన్వీనర్ కట్కూరి సునీల్ డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీకి చిత్త శుద్ధి ఉంటే ఈ జనవరి 26 నుండే అమలు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మేకల సుమన్ మహారాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సిలువేరు రవి జిల్లా కార్యదర్శి రొడ్డ మురళీకృష్ణ జిల్లా నాయకులు బర్ల నగేష్ ఆకునూరి రాకేష్ ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మ స్టూడెంట్ యూనియన్ డి ఎస్ యూ ఇంచార్జ్ పూరెల్ల విష్ణు పాల్గొన్నారు.

# దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

14 వ వార్డు కౌన్సిలర్ పగిళ్ల సుమిలారెడ్డి ప్రజాపాలన ప్రభుత్వంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు
14వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పంతంగి దశరథ ప్రజా గొంతుక న్యూస్,(జనవరి24) సూర్యాపేట:



దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలుమను ప్రభుత్వం వర్తింపజేయాలని 14 వ వార్డు కౌన్సిలర్ పగిళ్ల సుమిలా రెడ్డి అన్నారు. వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజాపాలన ప్రభుత్వంలో అర్హులైన వారి అందరికీ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని14 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంతంగి దశరథ అన్నారు. శుక్రవారం వార్డు ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఎవరైతే ప్రజా పాలనలో అసలు పెట్టుకోలేని వారు ఇప్పుడు పెట్టుకుంటే అధికారులు వచ్చి ఎంక్వయిరీ చేసి అర్హులకు ప్రభుత్వ%శీ% ఇచ్చే ప్రతి పథకం అందుతున్న అందుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రజల వద్దకే పాలన కాబట్టి ఎవరు కూడా ఆధైర్యపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అక్కిరెడ్డి ఉపేంద్ర, లింగంపల్లి సుజన్, బొమ్మగాని కృష్ణ, కాశిమల్ల వెంకటేష్, లక్ష్మయ్య, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# సర్వే చేసిన తర్వాతనే సంక్షేమ పథకాల అర్హుల జాబితా సిద్ధమైంది

..బి. శ్రీనివాస్,మున్సిపల్ కమీషనర్  విడతల వారీగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్,(జనవరి24) సూర్యాపేట:





స్థానిక 44 వ వార్డులో జరిగిన వార్డు సభకు విచ్చేసిన మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్ మాట్లాడుచూ రేషన్ కార్డుల, ఇందిరమ్మ ఇండ్ల కు ప్రజా పాలనా ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి అర్హుల జాబితా లో పేరు లేని వారు ఈసభ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డు ఉన్నవారు కుటుంబ సభ్యుల పేర్లు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు, సర్వే చేసిన తర్వాతనే అర్హుల జాబితా సిద్ధమైందని అన్నారు, స్థానిక కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా పాలనా లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు  అందుతాయని, విడతల వారీగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని అన్నారు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వార్డు సభను విజయవంతం చేసినందుకు కౌన్సిలర్ శ్రీనివాస్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు  కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్లు సారగాండ్ల శ్రీనివాస్, బూర సతీష్ ,వార్డు ఆఫీసర్ కృష్ణ, జవాన్ శ్రీనివాస్,వార్డు సభ్యులు ఇస్రార్ అహ్మద్, మన్సూర్, జ్యోతి , సరిత, శ్రీధర్, మధుకర్ రెడ్డి,రిజ్వాన్, సాయి, సోహైల్ మరియు ఆర్పిలు పద్మ, శ్యామల, లక్ష్మి ,జరిన  తదితరులు పాల్గొన్నారు

# పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి

ప్రజా గొంతుక జనవరి 24 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండలం చాపరాల పల్లి గ్రామ అడవి ప్రాంతంన్ని ఎంచుకొని పేకాట ఆడుతున్న ఎనిమిది మంది పేకాట రాయుళ్లపై ములకలపల్లి పోలీసులు శుక్రవారం నాడు మధ్యాహ్నం సమయంలో మెరుపు దాడి చేశారు. పేకాట స్థావర సంఘటన స్థలంలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని మరియు సంఘటన ప్రదేశంలో నుండి 5 మోటర్ ద్విచక్ర వాహనాలను,6000 రూపాయల నగదును,4 ఆండ్రాయిడ్ మొబైల్ లను,1 కీప్యాడ్ ఫోన్ మొత్తం 5 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. సంఘటన స్థలం నుంచి పారిపోయిన నలుగురు వ్యక్తుల పేర్లు తెలుసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మండలంలోని అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజశేఖర్ తో పాటు కానిస్టేబుల్ తిరుపతిరావు,రవికుమా,రమణ,చిన్ని,భాస్కర్ మరియు తేజ తదితరులు పాల్గొన్నారు. సహకరించిన పోలీస్ సిబ్బందిని ఎస్సై అభినందించారు.




# మాజీ శాసనసభ్యుడు కీ.శే.బిరుదు రాజమల్లుకు బిజెపి నాయకులు ఘననివాళి.



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ అధ్వర్యంలో బీసీ నాయకులు పెద్దపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కీ.శె. బిరుదు రాజమల్లు ప్రధమ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పిస్తూ, బిరుదు రాజమల్లు కు ఘననివాళి అర్పించిన సుల్తానాబాద్ బిజెపి నాయకులు. ఈ సందర్భముగా బిరుదు రాజమల్లు చేసిన సేవలను జ్ఞాపకం చేసుకొని, ఆర్థికంగా, రాజకీయంగా కష్ట నష్టాలను తట్టుకొని పెద్దపల్లి చరిత్రలో బీసీ నాయకులు పోరాడిన విధానం, తెగింపును సుల్తానాబాద్ కు పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చిన తీరును యువకులు భవిష్యత్తు తరాలు ఆదర్శంగా తీసుకొవలని తెలియ జేస్తూ ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, సుల్తానాబాద్ బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ , ఎనగందుల సతీష్, గజభింకర్ పవన్, చిట్టవేనీ సదయ్య, కందునూరి కుమార్, కొల్లూరి సంతోష్, శేకర్ మాస్టర్, మేండ శంకరయ్య, వేముల శ్రీనివాస్, దేశెట్టి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి వేళలో కనిపించని ప్రైవేట్ ఆసుపత్రి డాక్టర్లు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 24’

మెదక్ జిల్లా.శివంపేటలో ప్రైవేట్ ఆసుపత్రులలో రాత్రివేళలో అందుబాటులో ఉండని ఆర్ ఎం పి వైద్యులు ఉదయం రోగుల వద్ద జేబులు దండుకుని రాత్రి వేళలో ఆసుపత్రులకు తాళాలు వేసుకుని వెళ్తున్నారు. అందుబాటులో ఉన్నవాళ్లు మాత్రం రాత్రి వేళలో ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుంటున్నారు. రోగులకు మాత్రం రాత్రి వేళలో వైద్యం కోసం శివంపేట వదిలి నర్సాపూర్ మరియు తూప్రాన్ వేళల్సి వస్తుంది ఇబ్బందిగా మారింది. 24 గంటలు వైద్య సేవలు అందించే నాధుడే కరువు అయ్యాడు.

# పార్వతమ్మ గారి దశదిన ఖర్మకు హాజరై నివాళులు అర్పించిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

సిపిఐ పార్టీ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం గారి మాతృమూర్తి  పార్వతమ్మ గారి దశదినఖర్మకు హాజరై నివాళులర్పించినమాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి గారు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు మరియు పలువురు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గంధం తయారీ కార్యక్రమంలో పాల్గొన్న

## మాజీ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ముజావర్ షేక్ సైదా ముజావర్ సయ్యద్ జానీ

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్ పహాడ్ సైదులు దర్గా ఉర్సు ఉత్సవం లో ప్రధాన ఘట్టం అయిన గంధం తయారీ కార్యక్రమంలో మాజీ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ముజావర్ షేక్ సైదా, ముజావర్ సయ్యద్ జానీ తో కలిసి తయారుచేసి దర్గా నందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.. అనంతరం తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో, మిర్యాలగూడ ఎంఎల్ఏ బియల్ ఆర్ తో కలిసి ఉర్సు లో పాల్కొని గంధం తో ఊరేగించి దర్గా లో చదర్ కప్పి ప్రత్యేక ప్రార్థన చేయటం జరిగింది. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాన్ పహాడ్ ఉర్సూ ఉత్సవాలకు ఒచ్చే భక్తుల సంఖ్య పెరుగుతూనే ఉందని అట్టి భక్తులకు తగినట్లు వసతులు ఏర్పాటు చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో వారి కోరిన కోరికలు తీర్చాలని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేయటం జరిగింది.





# సంక్షేమ పథకాల అమలులో దేశానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శం...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా,బచ్చన్నపేట మండలం, గోపాల్ నగర్, నక్కవానిగూడెం,లక్ష్మపూర్, దబ్బకుంటపల్లి గ్రామలలో ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శం అని అన్నారు. 26 తారీఖున నాలుగు సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెడుతున్నారని, లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు నేరుగా అందుతాయని అన్నారు. ఇచ్చిన మాట తప్పని కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవబోతుందని అన్నారు.బిఆర్ఎస్ నాయకులు వారి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వలేకపోయారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంటే ఓర్వలేక వారి ఉనికిని కోల్పోతున్నామని ఏమి చేయాలో తెలియక ఆయోమయంలో పడ్డారని అన్నారు. జనగామ ప్రాంత అభివృద్ధి ప్రదాత కొమ్మూరి ప్రతాపరెడ్డి చొరవతో గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చొరవతో హైమాక్స్ లైట్ లు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియజేశారు. ఇంకా రానున్న రోజుల్లో ఎన్నెన్నో పథకాలు ప్రజలకు నేరుగా అందుతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చెర్మన్ నల్లనగుల శ్వేత వెంకన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దు హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా సందీప్ ,మాసాపేట రవీందర్ రెడ్డి, ఇజ్జగిరి రాములు, గణపురం నగేష్, ఆముదల మల్లారెడ్డి, బోదపట్ల ఐలయ్య, నల్ల మహేందర్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, గిద్దల రమేష్, కోడూరి మహాత్మ చారి, చెరుకూరి శ్రీనివాస్,వద్ది ఎల్లయ్య, బొట్టు సుధాకర్, బోయిని కొండస్వామి, మేకల ఉపేందర్ రెడ్డి, కర్రె నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో

## అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ జక్కుల వీరయ్య యాదవ్





ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని అర్హులకే ప్రజా సంక్షేమ పథకాలు అందుతాయని కౌన్సిలర్ జక్కుల వీరయ్య అన్నారు శుక్రవారం హుజూర్ నగర్ లోని మున్సిపాలిటీ పరిధిలో ని ఎన్ఎస్పి క్యాంప్ స్కూల్లో 23వ వార్డులో ప్రజా పాలనా సభ నిర్వహించడం జరిగింది ఈ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు పథకాలు అందేలా చూస్తామని కౌన్సిలర్ జక్కుల వీరయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీలోని 23వ ,వార్డులలో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి తో కలిసి పాల్గొని దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారి వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గత పది సంవత్సరాల నుంచి ఇవ్వని రేషన్ కార్డులను పెద ప్రజలకు ఇవ్వాలని సదుద్దేశంతో ఈ నెల 26 నుండి రేషన్ కార్డుతో సహా ఇతర పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు.నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పథకాలకు అర్హులైన అందరి దగ్గర నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని చెప్పారు.. అలాగే లీస్ట్ లో పేరు రానివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని వారు వార్డు ప్రజలకు తెలియజేశారు కార్యక్రమంలో ముషం సత్యనారాయణ మైపాల్ జానీ మీరాభి కరణం శీను కొప్పెర శారద మర్రి రవీందర్ రెడ్డి తోట ఉపేందర్ ప్రశాంత్ రాంబాబు వార్డ్ ఆఫీసర్ రాంప్రసాద్ రంగారావు నాగిరెడ్డి %=జూ% నాగమణి విజయ రంగమ్మ వెంకటరమణ లక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం...

## వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్న పేట మండలం పేద ప్రజల కోసం ప్రభుత్వం మరో నాలుగు కొత్త పథకాలు ఈనెల 26న ప్రారంభించేందుకు సిద్ధమైందని వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఏ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామానికి కూడా కొత్త రేషన్ కార్డులు ,ఇండ్లు ఇవ్వలేకపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక లేకపోతున్నారన్నారు. ఈనెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని వారు గ్రామసభలో చేసుకునే అవకాశం కల్పించారు. ఒకవేళ గ్రామ సభలో దరఖాస్తు చేసుకోపోతే ఈ పథకాలకు నిరంతర ప్రక్రియ అని ఎంపీడీవో ఆఫీసులో ఎప్పటికీ దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈనెల 26న 4 కొత్త పథకాలు అయినా రైతు భరోసా,పంట పెట్టుబడి సాయం,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాలను అమలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో వీటికి సంబంధించి లబ్దిదారుల జాబితా తయారీకి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సర్వే పూర్తి చేసింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రైతు కూలీలకు ఏడాది రూపాయలు 12 వేల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించనుంది. అలాగే ఇందిరా ఇల్లు పథకాన్ని కి లబ్దిదారులకు పలు విడతల్లో ఐదు లక్షలు ఇవ్వనుంది. అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డులో సవరణ చేయనున్నారు. పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు.






# కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట్ కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకుడు గంధమల్ల కిష్టయ్య తల్లి గంధమల్ల ఎల్లమ్మ అన్నారోగ్యతో మృతి చెందడం తో విషయం తెలిసిన వెంటనే వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చిన మేము అండగా ఉంటాం అని వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి లు మహాత్మ చారి కర్రే నరేష్ నల్లగోని బాలకిషన్ గౌడ్, ఆల్వాల ఎల్లయ్య, కురకుల రావి ,అల్వాల రమేష్, అవాదుజ శ్రీనివాస్ ,గుర్రపు బాలరాజు, దాచల్లి రాజయ్య ,మధు సుధన్ రెడ్డి సూతమేని రామకృష్ణ విజయ భాస్కర్ బండారు మల్లయ్య కర్రే లక్షమయ్య గాంధమల్ల ప్రవీణ్ రగిషెట్టి అబ్బసైలు తదితరులు పాల్గోన్నారు.



# వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ ను అభినందించిన గవర్నర్...

ప్రజా గొంతుక హైదరాబాద్ వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ తో మర్యాదపూర్వకంగా భేటీ కావడం జరిగింది. అనంతరం పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి పలు సంక్షేమ అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. అనంతరం వాస్విక్ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సేవ కార్యక్రమాల గూర్చి అడిగి తెలుసుకొన్నారు అనంతరం గవర్నర్ మాట్లాడుతూ మీరు ఇలాగే సేవాకార్యక్రమాలు కొనసాగిస్తూ నేటి యువతకు స్ఫూర్తిగా ఉండాలని కోరుకుంటు ఇంతటి సామాజిక స్పృహ కలిగిఉన్నందున మిమ్మల్ని అభినందిస్తున్నాను అని తెలుపుతూ జనవరి 26 న రాజభవన్ లో జరిగే ఎట్ హోమ్ తేనీటి విందు కార్యక్రమానికి రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో త్రిపుర రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ మాజీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి కూడా ఉన్నారు.



# మరణించిన కార్యకర్త కుటుంబానికి పరామర్శ

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చెప్యాల యాదగిరి గుండెపోటుతో మరణించగా పూలమాల వేసి నివాళు లర్పించి,వారి కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, చేర్యాల మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు బాలగోని కనకయ్య, గ్రామ సీనియర్ నాయకులు గార్లపాటి మహిపాల్ రెడ్డి, నల్ల మల్లయ్య,నీల రమేష్, గంగం బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, గిద్దెల రమేష్, మరియు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.